# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక :167 ఎడిటర్ వి.శ్రీనివాసరావు సోమవారం సెప్టెంబర్ 08 2025


## సమాజానికి సంపద సృష్టించి

# సేవలందించండి..

### యువ పారిశ్రామిక వేత్తలతో ఏపీ సీఎం చంద్రబాబు మాటా మంతి

**-అంతర్జాతీయ బ్రాండ్‌గా మన ఉత్పత్తులు తయారు కావాలన్న సీఎం చంద్రబాబు**

**-ఏ పరిశ్రమకైనా.. వ్యాపారానికైనా విశ్వసనీయతే ముఖ్యమన్న చంద్రబాబు**

**-సమీప భవిష్యత్తులో అమరావతి- హైదరాబాద్- బెంగుళూరు- చెన్నై అతిపెద్ద కారిడార్‌గా మారుతుందన్న సీఎం చంద్రబాబు**

**-యువ పారిశ్రామిక వేత్తలు కొత్త రంగాల్లోకి అడుగుపెట్టి సత్తా చాటాలని పిలుపు**




పరిశ్రమల ద్వారా సంపద సృష్టించి సమాజానికి సేవలందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. భారత్‌లోని ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు. నిన్న తన క్యాంపు కార్యాలయంలో ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్‌కు చెందిన యువ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు. అగ్రి ప్రాసెసింగ్, పర్యాటకం, డిఫెన్స్, స్పేస్, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్ ఇలా వేర్వేరు రంగాల్లో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. విశాఖ-చెన్నై మధ్య నాలుగు లేన్ల రైల్వే లైన్ ప్రాజెక్టుతో ఈ ప్రాంత పరిస్థితి పూర్తిగా మారుతుందని అన్నారు.

సమీప భవిష్యత్తులో అమరావతి-హైదరాబాద్-బెంగళూరు-చెన్నై అతిపెద్ద కారిడార్‌గా మారుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీలో గ్రీన్ ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటు కానుందని, అలాగే విశాఖలో గూగుల్ సంస్థ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని సీఎం తెలిపారు.

## టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి నారాయణ గుడ్ న్యూస్

**-వచ్చే ఏడాది మార్చి నాటికి 163 టిడ్కో గృహ సముదాయాలు అందుబాటులోకి వస్తాయన్న మంత్రి నారాయణ**



ఆంధ్రప్రదేశ్ టిడ్కో గృహ లబ్ధిదారులకు మంత్రి పొంగూరు నారాయణ శుభవార్త తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 163 టిడ్కో గృహ సముదాయాలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కర్నూలు శివారులోని జగన్నాథగట్టు వద్ద టిడ్కో గృహ నిర్మాణాలను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, టిడ్కో గృహ సముదాయాల వద్ద మౌలిక సదుపాయాలతో పాటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల నివాస అవసరాలతో పాటు సమగ్ర జీవన ప్రమాణాలు కల్పించేందుకే ఈ ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు.

**కర్నూలు టిడ్కో గృహాలపై ప్రత్యేక దృష్టి:**

జగన్నాథగట్టు ప్రాంతంలో నిర్మిస్తున్న 3,056 గృహాలను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఇక్కడ రూ. 1 కోటి వ్యయంతో తాగునీటి వసతి, అదనంగా రూ. 5 కోట్లు మౌలిక సదుపాయాల కోసం మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.

పదెకరాల స్థలాన్ని పరిశ్రమల కోసం కేటాయించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా స్థానిక ఉపాధికి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.

## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

**-: రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్**

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల పరిస్థితిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు నరక కూపాలుగా మారాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు, విష జ్వరాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందిస్తూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. కల్తీ ఆహారం పెడితే జైలుకేనని చేసిన హెచ్చరికలు గాలి మాటలయ్యాయి" అని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 2500 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబరపు ప్రకటనలు ఇచ్చే బదులు, వారికి సకాలంలో జీతాలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.



గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "నాడు కేసీఆర్ గురుకులాల సంఖ్యను 294 నుంచి 1024కి, విద్యార్థుల సంఖ్యను లక్షా 90 వేల నుంచి ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారు. విద్యపై పెట్టే ఖర్చును ఆయన పెట్టుబడిగా భావించారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి పడిపోయింది" అని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గాడితప్పిన గురుకుల వ్యవస్థను చక్కదిద్దాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## సూపర్ సిక్స్-సూపర్ హిట్...

# ఈ నెల 10న అనంతపురంలో కూటమి పార్టీల భారీ సభ

**-అనంతపురంలో ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి బహిరంగ సభ-ఈ నెల 10న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో కార్యక్రమం**

**-హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్-15 నెలల పాలన విజయాలను ప్రజలకు వివరించేలా ఏర్పాట్లు**

**-అధికారంలోకి వచ్చాక మూడు పార్టీల మొదటి ఉమ్మడి సభ-రాష్ట్రవ్యాప్తంగా తరలిరానున్న కూటమి శ్రేణులు**




ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు తొలిసారిగా ఉమ్మడి బహిరంగ సభను నిర్వహించబోతున్నాయి. ఎన్నికల హామీ అయిన 'సూపర్ సిక్స్' పథకాల అమలు విజయవంతం కావడంతో, ఈ విజయాన్ని ప్రజలతో పంచుకునేందుకు భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఈ సభకు అనంతపురం వేదిక కానుంది. ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురంలోని ఇంద్రప్రస్థనగర్‌లో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో ఈ సభను నిర్వహించనున్నారు. 2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 15 నెలల తర్వాత కూటమిలోని మూడు పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలి ఉమ్మడి సభ ఇదే కావడంతో దీనికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్ తో పాటు బీజేపీ రాష్ట్ర చీఫ్ పీవీఎన్ మాధవ్ హాజరుకానున్నారు.

గత 15 నెలల తమ పాలనలో సాధించిన విజయాలను, ముఖ్యంగా ఎన్నికల హామీల అమలు తీరును ప్రజలకు వివరించడమే ఈ సభ ముఖ్య ఉద్దేశం. 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాయని కూటమి నేతలు చెబుతున్నారు. ఈ వివరాలతో పాటు, రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, సుపరిపాలన అందించడం వంటి అంశాలను ప్రజల ముందు ఉంచనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యేలా కూటమి నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. 2024 ఎన్నికల్లో 164 స్థానాలతో చారిత్రాత్మక విజయం సాధించిన ఎన్డీఏ కూటమి, తమ ఐక్యతను, పాలన పటిమను చాటిచెప్పేందుకు ఈ సభను ఒక అవకాశంగా భావిస్తోంది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు...

**- రేవంత్ రెడ్డి కీలక సమావేశం**



తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ అనర్హత నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆదివారం జరిగిన ఈ భేటీలో తదుపరి అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. ఈ నోటీసులపై వివరణ ఇచ్చేందుకు తొలుత ఎమ్మెల్యేలు వారం రోజుల గడువు కోరారు. ఆ గడువు ముగియడంతో తదుపరి కార్యాచరణను నిర్ణయించుకునేందుకు వారంతా ముఖ్యమంత్రిని కలిశారు. అయితే, ఈ సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మినహా మిగిలిన తొమ్మిది మంది హాజరయ్యారు. ఇటీవల పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ నేపథ్యంలో స్పీకర్ నోటీసులను న్యాయపరంగా ఎలా ఎదుర్కోవాలి, ఎలాంటి వివరణ ఇవ్వాలనే అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు ఉన్న మార్గాలపై వారు లోతుగా మంతనాలు జరిపారు. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఫిరాయింపుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. తమ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఈ భేటీ స్పష్టం చేస్తోంది. తదుపరి ఏం జరగనుందనే విషయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# అన్నదాత పోరు కార్యక్రమంను విజయవంతం చేయండి

## -బాలాయపల్లి మండల వైసిపి అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి



వెంకటగిరి, నియోజకవర్గ%శీ% ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం వ్యవసాయం పట్ల కూటమి ప్రభుత్వం చూపుతున్న వివక్షకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమంలో బాలాయపల్లి మండలం లోని రైతు సోదరులు, వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా బాలాయపల్లి మండలం వైస్సార్సీపీ అధ్యక్షులు వెందోటి. కార్తీక్ రెడ్డి తెలిపారు.

# నంద్యాలలో సెప్టెంబర్ 13 , 14వ తేదీలలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు.



నంద్యాల రిపోర్టర్/మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల పట్టణంలో సెప్టెంబర్ నెల 13వ, 14వ తేదీలలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం మరియు ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ నిర్వహణలో జాతీయస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టు ఎంపిక కోసం శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి రాపిడ్ అండ్ బ్లిట్జ్ వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలు కుమారి ముని నాగలక్ష్మి జ్ఞాపకార్థం నిర్వహించబడుతున్నవి క్రీడాకారుల భోజనం వసతి మరియు మెమొంటో లను ముని నాగలక్ష్మి అన్న, బేతంచర్ల పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ ఎం పీ రాజేష్ సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ పోటీల్లో పాల్గొనడానికి వివిధ జిల్లాల క్రీడాకారులు హాజరవుతున్నారు.ఈ నెల 9 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవలసి ఉంటుంది.ఇతర వివరాలకుసంప్రదించవలసిన నెంబరు: 9010451585.

# దేశంలో రేషన్ ఎక్కడైనా తీసుకునేలా ఈ కార్డు పంపిణీ

చాట్రాయి, మండలం రిపోర్టర్ - చంద్రశేఖర్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా మండలం నూజివీడు నియోజకవర్గ శాసనసభ్యులు గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం

చాట్రాయి మండలంలోని కోటపాడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మట్టా శివ నాగరాజు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ గ్రామ నాయకులు మంచినా పూర్ణ చంద్రరావు చేతుల మీదుగా స్మార్ట్ కార్డులు ఆదివారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మంచిన పూర్ణచంద్రరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వాన్ని కొనిఆడారు ఈ కార్డు మన దగ్గర ఉండే ఏటీఎం కార్డు లానే పనిచేస్తుందని

స్మార్ట్ రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల వివరాలు ఈ కార్డు పై ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. యు ఆర్ కోడ్ (క్యూ ఆర్ కోడ్) స్కాన్ చేస్తే గడిచిన 6 నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయని తెలిపారు. దేశంలో ఎక్కడైనా%శ్రీ% రేషన్ తీసుకునేలా ఈ కార్డు ద్వారా కూటమి ప్రభుత్వం వెసులు బాటు కల్పించిందని అన్నారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి మట్టా శివ నాగరాజు టిడిపి మండల మాజీ అధ్య క్షులు అబ్బ దాసరి కృష్ణ, సచివాలయం సిబ్బంది. రేషన్ షాపుల డీలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయురాలు దొడ్డా పావనికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు....

ఒంగోలు, (శుభోదయం న్యూస్): ఒంగోలులోని కలెక్టర్ హాలులో శుక్రవారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పలు ప్రభుత్వ ఉపాధ్యాయులకు జాయింట్ కలెక్టర్ రోణ%శీ%కి గోపాలకృష్ణ, డీఈవో ఎ. కిరణ్ కుమార్ జిల్లా ఎస్పీ దామోదర్, సంతనూతలపాడు శాసనసభ్యులు శ్రీ బి ఎన్ విజయ్ కుమార్, మరి టైమ్స్ అధినేత సత్య , ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలందరూ పాల్గొన్నారు. పెద్దారవీడు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల %ళి% డీప్ %రి% పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకి, సొంతం నిధులు ఖర్చుపెట్టి అనేక కార్యక్రమాలు చేశారు, ఉపాధ్యాయరాలు పావనికి ఈ అవార్డు రావడం పట్ల ఎంఈఓ 1 పి శ్రీనివాసులు, ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యం అభినందనలు తెలిపారు వారితో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పావని అభినందించారు.

జిల్లా స్థాయిలో ఎంపీక ఆవడం పై పాఠశాల హెడ్మాస్టర్ జోష్ణ, ఉపాధ్యాయులు పద్మావతి, సీతమ్మ, బీబీ, రాజు, శంకర్ పావని నీ తదితరులు అభినందించారు.సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని వారు కొనియాడారు.

# లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ చిన్నారికి రక్తదానం




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 8 (శుభోదయం న్యూస్) : లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ చిన్నారికి రక్తదానం చేసింది వివరాల్లోకి వెళితే ఆదివారం సాయి కృష్ణ నర్సింగ్ హెూమ్ లో తేజస్విని అనే చిన్నారికి ఏబీ పాజిటివ్ రక్తం అవసరం కాగా చిన్నారి బంధువులు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు రంజాన్ ను సంప్రదించారు దీంతో ఆయన ఏవి పాజిటివ్ రక్తదాత అబ్బయ్య కాలనీలో షేక్షావలికి సమాచారం అందించారు దీంతో బ్లడ్ బ్యాంకు కి వచ్చి రక్తదానం చేశారు ఈ సందర్భంగా రంజాన్ షేక్షావలికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా అభిషేకాలు





గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 8 (శుభోదయం న్యూస్) : మద్దికేర గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అభిషేకంతో పాటు విశేష పూజలు చేశారు ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్న కూటమి ప్రభుత్వం

## -మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 8 (శుభోదయం న్యూస్) : అన్నదాత పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి చేస్తున్నదని యూరియా ఎరువులు రైతన్నలకు ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారని కుటుంబ ప్రభుత్వంపై వైసిపి నాయకుడు మాజీ వై ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు అన్నదాత పోరు గోడపత్రికలను ఆయన తన క్యాంపు కార్యాలయంలో వేలాది మంది వైసీపీ నాయకులు కార్యకర్తలు రైతన్నల మధ్య విడుదల చేశారు ఈ సందర్భంగా వై వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పైన కావస్తున్న ఇచ్చిన హామీలను పెడదోవ పెట్టిందన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరచకుండా ప్రజల తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని ప్రస్తుతం అన్నదాతలపై పగబెట్టిందన్నారు వరితోపాటు ప్రతి పంటకు యూరియా ఎరువుఎంతో అవసరం అని అది గుర్తించకుండా యూరియాను రైతులకు ఇవ్వకుండా ప్రభుత్వం బ్లాక్ మార్కెట్లో అమ్ముకునేందుకు సిద్ధమవుతుందన్నారు ముఖ్యంగా కూటం ప్రభుత్వాన్ని ప్రశ్నించే వైసీపీ నాయకుల మీద కార్యకర్తలు వైసిపి సోషల్ మీడియా వారి మీద అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతుందన్నారు రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని కొనసాగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఈ మధ్యనే తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి తన ఊరికి వెళ్లకుండా కూటం ప్రభుత్వం అడుగడుగునా పోలీస్ సిబ్బందితో అడ్డుకుంటూ ఉంటే ఆయన ఏకంగా హైకోర్టును ఆశ్రయించిన హైకోర్టు అనుమతి ఇచ్చిన కూడా మరీ ఇబ్బంది పెట్టిందన్నారు ఇక విధి లేఖ సుప్రీంకోర్టుకు వెళ్లడంతో సుప్రీంకోర్టు తీర్పు కూటమిప్రభుత్వానికి చెంప దెబ్బ అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు గోడపత్రికలను విడుదల చేసిన.... మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి నైరుతి రెడ్డిలు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 8 (శుభోదయం న్యూస్): అన్నదాతలపై కూటమి ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 9న అన్నదాత పోరు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క వైసీపీ నాయకులు కార్యకర్తలు రైతన్నలు విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డిలు పిలుపునిచ్చారు ఆదివారం వైసీపీ క్యాంపు కార్యాలయంలో అన్నదాత పోరు గోడపత్రికలను వేలాదిమంది వైసీపీ నాయకులు కార్యకర్తలు రైతన్నల మధ్య విడుదల చేశారు ఈనెల 9 తేదీ మంగళవారం ఉదయం 9:30 నిమిషాలకు వైసీపీ క్యాంప్ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ మెయిన్ రోడ్డు గుండా రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి భారీ ఎత్తున వెళ్లేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలన్నారు.

# ఈనెల 9న అన్నదాత పోరుకు కదలిరండి

## -డక్కిలి వైసీపీ అధ్యక్షులు చింతల శ్రీనివాసులు రెడ్డి



వెంకటగిరి, నియోజకవర్గ ఇన్చార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం రాష్ట్రంలో రైతాంగ సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ ఈనెల 9వ తేదీన అన్నదాత పోరు పేరిట ఆందోళనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు నిచ్చింది. యూరియా కొరత.. గిట్టుబాటుధరల్లేక రైతులు విలవిల్లాడుతున్నా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తుందని రైతుల గళం వినిపించేందుకు ఈ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డక్కిలి మండలం వైయస్సార్సిపి అధ్యక్షులు చింతల శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం వైసీపీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్ న్ను చింతల శ్రీనివాసులురెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి సర్కార్ రైతు సమస్యలపై మొద్దునిద్ర పోతోందని,అన్నదాతల పట్ల నిర్లక్ష్యంతో ఉన్న ఈ ప్రభుత్వం కళు ్ళ తెరిపించేందుకే ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ ఆర్సీపీ ఆందోళనలు చేపట్టనుందని చెప్పారు. రైతులకు కనీసం అవసరమైన మేరకు యూరియాను కూడా అందించలేని పాలన కుటమి ప్రభుత్వం సాగిస్తున్నారని మండిపడ్డారు, రైతు లకు న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాడుతుందని స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్డీవో కేంద్రాల వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేసిన అనంతరం గూడూరు ఆర్డీవో గారికి వినతి పత్రాలు అందజేస్తామని వైయస్సార్సిపి డక్కిలి మండలం అధ్యక్షులు చింతల శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. డక్కిలి మండలం వైసీపీ నాయకులు, రైతుసంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున హాజరు కావాలన్నారు.పోస్టర్ ను ఆవిష్కరించడం ద్వారా ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళతామన్నారు.

# అన్నదాత పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): పట్టణ వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులతో కలసి అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించనున్నారు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ఎరువుల కోతలపై 9వ తేదీన అన్నదాత పోరు కార్యక్రమం జరగనున్నది.ఈ నేపథ్యంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదివారం వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు వైయస్సార్సీ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి అన్నదాత పోరు కార్యక్రమం యొక్క పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా,ఎరువులను వెంటనే పంపిణీ చేయాలనీ, ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి, ఉచిత పంటల భీమా పునరుద్దించాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి మధుసూధన్ రెడ్డి,ఉత్తరాజి శరవణ,ముత్తు, సిరాజ్, శ్రీవారి సురేష్,కంట ఉదయ్,ఫజల్,మధు రెడ్డి,పులి రామచంద్ర, ఆర్కేడ్ శంకర్,చుక్కల కిరణ్,పెరుమాళ్ చౌదరి,బావాజీ, మున్నా రాయల్,నారాయణ,జయకృష్ణ రెడ్డి,రవి తదితరులు పాల్గొనారు పాల్గొన్నారు.



## ఎరువుల కొరత, అధిక ధరల పై జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఫిర్యాదు చేయండి -తాసిల్దార్ రమాదేవి

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 8 (శుభోదయం న్యూస్) : ఎరువుల కొరత అధిక ధరలు పై తమ ఫిర్యాదులను జిల్లా కమాండెంట్ కంట్రోల్ రూమ్ కలెక్టర్ అనంతపురం 8500292992 కు ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పై నంబర్ పై ఫిర్యాదు చేయాలని తాసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు.



# జగన్ జీవితమంతా అబద్ధపు మాటలే

## -డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి వేల కోట్ల రూపాయల సంపాదన కోసం ప్రజల చేత విషపూరితమైన చీప్ లిక్కర్ తాగించిన జగన్ రెడ్డి జీవితమంతా అబద్దాలే అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.తన ప్రభుత్వంలో రూ.8500 కోట్లతో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తానని ప్రగల్భాలు పలికి,వాటిని తేలేక పోయింది కాక,ఇప్పుడు చంద్రబాబు మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసేస్తున్నారని గగ్గోలు పెడుతున్న జగన్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఒకసారి ప్రభుత్వం ఖరారు చేసిన ఎలిజిబిలిటీ క్రైటీరియాను జగన్ చదివి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.గత వైసిపి ప్రభుత్వ పాలనలో జీఓ నెంబర్ 133, 107, 108 తెచ్చి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల పేరుతో, పేద విద్యార్థుల సీట్లు అమ్ముకుంది వాస్తవం కాదా ? ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో మ్యానేజ్మెంట్ కోటా తెచ్చి, సీట్లు అమ్ముకోలేదా ? ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో "సెల్ఫ్ సస్టైనబుల్ ఫైనాన్సియల్" మోడల్ తెచ్చింది వాస్తవం కాదా ? ఇలా ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో లక్షల లక్షల ఫీజులు నిర్ధారించి, మ్యానేజ్మెంట్ కోటా పేరుతో దోచుకుంది జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు.గత వైసిపి పాలనలో ఎన్డీఏ ప్రభుత్వం ఏపీకి 17 కాలేజీలు మంజూరు చేసింది.వీటి నిర్మాణం పూర్తి కావాలంటే రూ.8,480 కోట్లు అవసరం. అందుకు గాను వీటి నిర్మాణానికి కేంద్రం రూ.975 కోట్లు, వైసీపీ సర్కారు కేవలం రూ.476 కోట్లు కలిపి మొత్తం ఖర్చు చేసి, ఒక్క కాలేజీ పూర్తి చేయని హీనచరిత్ర జగన్ రెడ్డిది అని ఆరోపించారు.14 ఏళ్ళ ముఖ్యమంత్రిగా,22 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘన చరిత్ర చంద్రబాబు దని, మళ్ళీ ఇప్పుడు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేస్తూ, ఇప్పుడు మరో పది మెడికల్ కాలేజీలు చంద్రబాబు కడుతున్నారని, ఈ విషయంపై జగన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు అన్నీ పిచ్చి ప్రేలాపనలు అని ఎద్దేవా చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్



కళాశాలల్లో చంద్రబాబు నాయుడు హయాంలో 5015, రాజశేఖర్ రెడ్డి హయాంలో 1245, జగన్ రెడ్డి హయాంలో కేవలం 950 సీట్లు వచ్చాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఎసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్,మునిరాజా యాదవ్,వజ్రం కిషోర్,గాజుల భగత్, మణి,సంజాకుల మురళీకృష్ణ,కృష్ణమూర్తి, మురళీ నాయుడు,సులేమాన్,శివ, చంద్రమౌళి,సిరాజ్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువజన సంఘం సమీక్ష సమావేశానికి హన్మకొండకు బయలు దేరిన మంగపేట మండల కమిటీ

మంగపేట, మండల రిపోర్టర్- తులసి (శుభోదయం న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండల ఆవిర్భావ దినోత్సవం - 2025 తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (రి.నెం.1033/77) యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవం-2025న నిర్వహించుటకు సమీక్ష సమావేశం తేదీ: 07-09-2025ఆదివారం రోజు న అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు డా "జె బి రాజు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య

వేదిక: నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణం, పబ్లిక్ గార్డెన్, హన్మకొండ

డా "మధుపాక ఎల్లయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 49వ అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని సెప్టెంబర్ 21, 2025న ఘనంగా నిర్వహించుటకు సమీక్ష సమావేశనికి బయలు దేరిన మంగపేట మండల అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ అంబేద్కర్ ఆశయాల కోసం పని చేస్తాం ఆశయాలను నెరవేరస్తా%శీ% డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలు కొనసాగిస్తాం సీనియర్ నాయకులు కర్రీ శ్యామ్ బాబు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దిగొండ కాంతారావు, మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్, ప్రధానకార్యదర్శి జానపట్ల జయరాజు, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస చారి, కర్రీ శ్రీను, కోశాధికారి యాసం హరీష్, నిమ్మగడ్డ ప్రవీణ్, అంబేద్కర్ యువజన సంఘం సమీక్ష సమావేశానికి బయలుదేరిన మంగపేట మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.

# బుట్టాయిగూడెం గ్రామం ఎస్ టి కాలనీలో అనేక రకాలుగా సమస్యలు ఉన్నాయి

## -ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా నాయకుడు గుంటి రాజు



మంగపేట,మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్ ): చెరువు తలపున పెట్టుకొని చాప దూపకు ఏడ్చినట్టు గోదావారి పక్కన పెట్టుకొని నీళ్లు లేకపోయే .నెలకు 300 వందల రూపాయలు

పెట్టి నీళ్లు కొనుకునే దౌర్భాగ్య పరిస్థితి ఈ తెలంగాణ లో ఎక్కడైన ఉన్నదా అంటే ఉన్నది.వర్షకాలం అని తెలిసి కూడా బ్లీచింగ్ పౌడర్, మెడికల్ క్యాంపు, దోమలు మందు గాని తగిన జాగ్రత్తలు తీసుకుంటాలేరు పట్టించుకోని అధికారులు, నాయకులు.ఎన్నో ఏళ్ల నుండి మా గోస ఎంత మంది అధికారులకి చెప్పిన ఒక చెవితో విని ఇంకో చెవితో వదిలేస్తున్నారు ఆదివాసులము అని చిన్న చూపు ఎందుకు.మా సమస్యలు తీర్చక పోతే కలెక్టర్ ఆఫీస్ నీ ముట్టడిస్తాము.

# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా పెద్ద ఎక్లార పాఠశాల ఉపాధ్యాయుడు నాగయ్య




జుక్కల్ ఆర్ సి ప్రతినిధి, ఆగష్టు 07 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగాపెద్ద ఎక్లార పాఠశాల ఉపాధ్యాయుడు నాగయ్యమద్నూర్ మండలం పెద్ద ఎక్లార గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎం. నాగయ్య జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు విద్యశాఖ అధికారులు తెలిపారు. సంబంధిత విషయ బోధనలో విద్యార్థులకు సులభంగా అత్యున్నత కల్పించారని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన ఎం నాగయ్యను మండల ఉపాధ్యాయులు సునీల్ సార్, శివరాం సార్, ప్రకాష్ సార్, బాస బాల్ కిషన్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# కోలా ఆనంద్‌కి ఘన సన్మానం



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యత స్వీకరించిన అందరివాడు కోలా ఆనంద్ కి కూటమి నాయకులు పట్టణంలోని సరస్వతి ఆడిటోరియం నందు ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కోలా ఆనంద్ గెలిచిన ఓడిన, అధికారం ఉన్న లేకపోయినా పార్టీలకు సంబంధం లేకుండా ఎవరు సహాయం అడిగినా కాదనుకుంటా శాయ శక్తుల సహాయం చేస్తారని,ఒక్కసారి పరిచయము ఏర్పడితే ఎన్ని సంవత్సరాల తర్వాత అయినా అందరిని పేరు పెట్టి ఆప్యాయంగా పలకరిస్తూ అందరి మనసులలో స్థానం సంపాదించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి,రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ కి,జిల్లా అధ్యక్షుల సామంచి శ్రీనివాస్ కి, ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి కి,కేంద్ర మరియు రాష్ట్ర పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన గరికపాటి చంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషేధ రాజు, చిత్తూరు చిట్టి బాబు, తెలుగుదేశం నాయకులు ముని రాజా యాదవ్, కాసర రమేష్, వజ్రం కిషోర్, గుర్రప్ప శెట్టి, సుబ్బయ్య, విజయ్ కుమార్, జనసేన నాయకులు విజయ్, కొట్టే సాయి, బిజెపి జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, పదాధికారులు , సీనియర్ నాయకులు,యువ మోర్చా సభ్యులు, కోలా ఆనంద్ అభిమానులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు

# ఆహ్లాదకరమైన వాతావరణంలో బృందారెడ్డి జన్మదిన వేడుకలు



మొలకలచెరువు, (శుభోదయం న్యూస్): మొలకలచెరువులోని శ్రీ శారద హై స్కూల్ మరియు ఆక్స్ ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత శ్రీవాణి సనత్ కుమార్ ఏకైక ముద్దుల కుమార్తె బృందారెడ్డి జన్మదిన వేడుకలను పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల మధ్యలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ స్వీట్స్ పంచిపెట్టారు. బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి తండ్రికి తగ్గ తనయురాలు అనిపించుకోవాలని ఉపాధ్యాయులు బృందారెడ్డిని దీవించారు. ఉపాధ్యాయులకు స్వీట్స్ మరియు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీవాణి సనత్ కుమార్, గోపాల్, టీఎస్ రవికుమార్, ఉపాధ్యాయులు నజీర్, నూర్ మహమ్మద్, రవీంద్ర, ఇంతియాజ్ పాల్గొన్నారు.

# చిప్పలేరులో గుర్తుతెలియని శవం



బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలుమండలంలోని జడగోగుల - జువ్వలదిన్నె గ్రామాలమధ్యఉన్నచిప్పలేరు వాగు బ్రిడ్జికింద కొద్దిదూరంలోఆదివారం గుర్తుతెలియని మగవ్యక్తి శవము నీళ్లలోకొట్టుకొని వచ్చినట్లు బిట్రగుంట పోలీస్ స్టేషన్ ఎస్ ఐ నక్కప్రభాకర్ తెలిపాడు.స్తానికరెవెన్యూఅధికారులుఇచ్చినసమాచారంమేరకు తనసిబ్బందితో సదరుప్రదేశానికి వెళ్ళి నీటిలోనుండిశవాన్ని బయటకితీసి పరిశీలించగా సదరు వ్యక్తి సుమారు 45-55 సంవత్సరాల వయస్సుకలిగిన మగ వ్యక్తిఅని ఆతనికుడిచేతి పై నాగులూరిసిగయ్య -సుశీలమ్మ అనుపేర్లుఉన్నాయన్నారు. కుళ్ళినస్థితిలోఉన్నశవాన్ని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నామన్నారు.

# తైక్వాండో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిప చేస్తుంది




బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మండలం బిట్రగుంట రైల్వే ఇన్స్టిట్యూట్ లో ఇంటర్ నేషనల్ మాస్టర్ ఇ.రవిగన్ ఆధ్వర్యంలో తైక్వాండో విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావిచ్చేసిన స్థానిక ఎస్సై ఎన్.ప్రభాకర్ రావు, దగదర్తి ఎస్సై జంపాని కుమార్ మాట్లాడుతూ తైక్వాండో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిప చేస్తుందని క్రమశిక్షణతో నేర్చుకోవాలని అన్నారు. .బిట్రగుంట వాకర్స్ మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు యాదవ్, స్పర్జన్ రాజు, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి గోవిందరాజులు మాట్లాడుతూ వ్యక్తిగతంగా , సామాజికంగానే కాకుండా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలో అవకాశాలకు తైక్వాండో ఉపయోగ పడుతుందన్నారు. 23 మంది విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ నిర్వహించగా వారిలో ప్రతిభను ప్రదర్శించిన 8 మందికి డబుల్ ప్రమోషన్ లభించింది. అనంతరం ముఖ్య అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , వారి తల్లిదండ్రులు , స్థానికులు తదితరులు ఉన్నారు.

# సింహాద్రిరావుకి రాష్ట్రస్థాయిఉత్తమసేవాపురస్కారం




బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావుకు ప్రజా సంకల్పవేదికసంస్థ కడపశ్రీహరి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేకకార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఉత్తమసేవాపురస్కారం ప్రజా సంకల్పవేదిక రాష్ట్రచైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రహైకోర్ట్ న్యాయవాది మదిరెరంగసాయి రెడ్డి చేతులమీదుగా అందజేయడంజరిగింది. ఈ సందర్భంగా రంగసాయిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రపతిఅవార్డ్ గ్రహిత డాక్టర్ సింహాద్రిరావుకు తమసంస్థద్వారా సేవాపురస్కారంఅందించటం అదృష్టంగాబావిస్తున్నామని, 3దశాబ్దాలకాలంగా హెచ్.ఐ.వి ఎయిడ్స్ మరియుఅనాథలకు అందిస్తున్నసేవలనుగుర్తించి ఈ పురస్కారంఅందజేశామన్నారు. అవార్డ్ గ్రహిత కట్టిపల్లిసింహాద్రి రావుమాట్లాడుతూ అవార్డులువృత్తిపట్లమరింత బాధ్యతపెంచుతాయని, జీవితాంతం నిరాశ్రయులకుఇలాగే సేవచేస్తానని,అవార్డుఅందజేసిన ప్రజాసంకల్పవేధికవారికి ధన్యవాదాలు తెలుపుతున్నాన న్నారు.

# బిలకూటక్షేత్రం మూసివేత



బిట్రగుంట, (శుభోదయం న్యూస్ ): బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి బిలకూటక్షేత్రాన్ని 12 గంటలపాటుమూసివేస్తున్నట్లు ఆలయ ముఖ్యకార్యనిర్వహణ అధికారి అరవరాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపాడు. ఆదివారం భాద్రపదపౌర్ణమి,సంపూర్ణచంద్రగ్రహణంఏర్పడనుందున ఆదివారం మధ్యాహ్నం స్వామివారికి పూజాకార్యక్రమాలు ముగిసినతర్వాత ఆలయాన్ని మూసివేయడంజరుగుతుందని, తిరిగి సోమవారం ఉదయం ఆలయశుద్ధి, సంప్రోక్షణఅనంతరం భక్తులకు స్వామివారి దర్శనం యధాతధంగాకొనసాగిస్తామని, పైవిషయాన్ని భక్తులు గమనించాలని ఈవో తెలిపారు.



# శ్రీకాళహస్తిలో యువకుడు మిస్సింగ్

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): శ్రీకాళహస్తిలోని టూ టౌన్ పరిధిలో షేక్ రఫీ (28) కనిపించడం లేదని సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. సదరు యువకుడు వాహనాలు కొని అమ్మే బిజినెస్ చేస్తుంటాడన్నారు. ఇతను ఈనెల 5వ తేది రాత్రి నుంచి ఇంటి నుంచి వెళ్లిపోయి, తిరిగి రాలేదన్నారు. సమాచారం తెలిసిన వారు తమకు చెప్పాలని ఆయన కోరారు.

# పాగుంట పెత్తందారుల పై హత్యా యత్నం కేసు నమోదు చేయాలి - టి ఆర్ వి ఎస్

గద్వాల్, జిల్లా ప్రతినిధి - రమేష్ (శుభోదయం న్యూస్) : రజకులపై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన కేటీ దొడ్డి మండలం పాగుంట గ్రామంలోని పెత్తందారులపై తక్షణమే హత్యాయత్నం కేసు నమోదు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం( టి ఆర్ వి ఎస్)రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పెత్తందారుల చేతిలో గాయపడిన రజకులను పరామర్శించి డిఎస్పి గారికి వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31.08.2025 న అర్ధరాత్రి 1: 30 గంటల సమయంలో పాగుంట గ్రామానికి చెందిన రమేష్,నతి రంగన్న, వీరేష్,అనే పెత్తందారులు,అదే గ్రామానికి చెందిన చాకలి దేవేంద్రప్ప ఇంటి పైకి మద్యం తాగి, ఖాళీ మద్యం సీసాలు విసిరేసి గొడవకు దిగారాని,అయిన రజక దేవేంద్రప్ప ఎటువంటి వాగ్వివాదం చేయలేదన్నారు.రాత్రి జరిగిన గొడవ గురించి మరుసటి రోజు ఉదయం పంచాయతీలో మాట్లాడదామని చాకలి దేవేంద్ర అతని కుమారుడు ప్రవీణ్ ను పెత్తందారులే పిలిపించారని అన్నారు. పంచాయతీ పెద్దల దగ్గరకు వెళుతుంటే మార్గమధ్యలోనే రమేష్, వీరేష్, నత్తి రంగస్వామి, బొందం వీరేష్, చిన్న వీరేష్ పెత్తందారులతో పాటు, బోయలగూడెం గ్రామానికి చెందిన కొంతమంది పెత్తందారులను పిలిపించుకొని రాళ్ల కట్టెలతో మూకుమ్మడిగా దేవేంద్రప్ప అతని కుమారుడు ప్రవీణ్ కుమార్ పై, వారి కుటుంబ ఆడపడుచు లపై దాడి చేశారని తెలిపారు. అడ్డువచ్చిన రజక మహిళలపై కూడా అసభ్య పదజాలంతో దూషించి దాడి చేశారని అన్నారు."మా ఇంటి ముందు అడుక్కుతినే కుక్కలు మమ్మల్ని ప్రశ్నిస్తారా" అంటూ పురుషుల బీజాలపై దాడి చేసి, మహిళలను సైతం అసభ్య పదజాలంతో దూషిస్తూ తీవ్రంగా గాయపరిచారని అన్నారు.పెత్తందారులు చేసిన దాడిలో దేవేంద్రప్ప బీజలకు గాయాలై,నడుములు విరిగాయని,అతని కుమారుడు ప్రవీణ్ కు తల పగిలి నాలుగు కుట్లు పడ్డాయని అన్నారు. సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న ఇప్పటివరకు పెత్తందారులపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి,చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు.రజకులపై దాడి చేసిన పెత్తందారులు దర్జాగా గ్రామంలో కాలర్ ఎగరేసుకొని తిరుగుతున్నారని, పోలీసు విభాగం శాఖపరమైన చర్యలు తీసుకోకపోతే ఇది తప్పుడు సంకేతానికి ఆనవాళ్లు అవుతుందని అన్నారు. పెత్తందారుల ఆగడాలకు అడ్డుకట్ట వెయ్యకపోతే భవిష్యత్తులో అణగారిన కులాలపై ఇటువంటి దాడులు మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు.దాడి చేసిన



పెత్తందారులను అరెస్ట్ చేయకపోవడం వల్ల రజకులు గ్రామంలోకి వెళ్లాలంటే భయంతో అభద్రతాభావానికి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే పెత్తందారులను అరెస్టు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి రజకులలో మనోధైర్యాన్ని నింపాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఈ అంశాన్ని రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారుస్తామని హెచ్చరించారు.



# ఘనంగా వినాయక నిమజ్జనోస్తవం

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జిల్లా (శుభోదయం న్యూస్): వాంకిడి మండల కేంద్రంలోని ఖిరిడి గ్రామంలో వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,
వినాయక చవితిని పురస్కరించుకొని గ్రామంలో పలు వీధుల గుండా మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో 11 రోజులపాటు గణనాథులకు కుంకుమ పూజలు, సరస్వతి పూజలతో పాటు,
అన్నదానాలను నిర్వహించారు.పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జనోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా కోలాటాలు, డప్పులు, డీజేలు, బాణసంచా, యువత కేరింతల మధ్య గ్రామంలోని ఆయా వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి కొమురం భీం ప్రాజెక్టు నది తీరాన గణనాథులను నిమజ్జనం చేశారు,నిమజ్జనం సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. గ్రామంలోని పలు వీధులలో ఏర్పాటుచేసిన మండపాలలోని వినాయకులను స్థానిక హనుమాన్ మందిర్ వద్దకు శోభయాత్రతో తీసుకొచ్చి పలు వినాయక మండపాల లడ్డూలకు వేలంపాట నిర్వహించారు. 11 రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డును దక్కించుకునేందుకు పలువురు భక్తులు పోటీపడ్డారు

# ఘనంగా మమ్మద్ ప్రవక్త వేడుకలు

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 07 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం మైనార్టీ సోదరులు ఘనంగా ఆదివారం మిలాద్ ఉన్ నబీ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఖాత్గావ్ గ్రామంలో మసీదులో మైనార్టీ సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ సందర్భంగా క ప్రత్యేక ప్రార్ధనలు, మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర జీవనశైలి గురించి వివరించారు. ప్రవక్త సర్వ మానవాళి శాంతితో ఉండాలని సందేశం ఇచ్చారని గుర్తు చేశారు.




ప్రతి ఒక్కరు మహ్మద్ ప్రవర్త చూపిన బాటలోనే నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాత్గవ్ గ్రామ మఠ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి గారు ముస్లిం పెద్దలు ఆఫీసే ఖారీ ముసిన్, శంకర్ పటేల్, సిద్రం పటేల్, గణపతి రెడ్డి,సాబ్ మజీద్ మొలిసబ్, షేక్ హైమద్,పాషా పటాన్, సయ్యద్ మౌలానా, సయ్యద్ జుబేర్ షేక్ సమీర్,షేక్ అస్లాం, షేక్ అవేజ్ మరియు ముస్లిం సోదరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కొడకంచిలో నూతన బస్ స్టాప్ ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ**

**రిటైర్డ్ ఉపాధ్యాయులు అనుముల రాములు చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

జిన్నారం, (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ కొడకంచి గ్రామంలో నూతన బస్ స్టాప్ ను గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రిటర్మెంట్ ఉపాధ్యాయుడు అనుముల రాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మహిళలకు ఇబ్బంది కాకుండా ఈ యొక్క ప్రయాణ ప్రాంగణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు రాములు సార్ మాట్లాడుతూ ఈ బస్ స్టాప్ ప్రజలకు అన్ని విధాల రవాణా సౌకర్యాలకు అందుబాటులో ఉంటుంది ముఖ్యంగా పేద ప్రజలకు బస్సు ఆగడానికి ఆటోలు ఆగడానికి మరియు వర్షానికి ఎండకు ప్రయాణికులకు కూర్చోవడానికి ఈ బస్ స్టాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది కాబట్టి గ్రామ ప్రజలందరూ ఈ బస్టాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం అన్నారు.ఇదే విధంగా కొడకంచి గ్రామ ప్రజలు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు కలిసికట్టుగా ఉండి , గ్రామ అభివృద్ధికి సహకరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ, మాజీ సర్పంచ్ శివరాజ్, మాజీ ఉపసర్పంచ్ అభిలాష్, మాజీ వార్డ్ మెంబర్స్ గ్రామ యువకులు గ్రామ పెద్దలు మరియు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# బి ఆర్.ఎస్‌లోనే ఉన్నా

**-గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : తానెప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని బీఆర్ఎస్ గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్రెడ్డి అంటున్నారు., తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నానని.. కేసీఆర్ ని గౌరవించే వారిలో తాను మొదటి వ్యక్తినని.. అంటున్నారు బీఆర్ఎస్ గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్రెడ్డి. తానెప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని, ఇప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నానని కృష్ణమోహన్రెడ్డి చెప్పారు. పార్టీ ఫిరాయింపు అంశానికి సంబంధించి స్పీకర్ నోటీసుకు సమాధానం ఇచ్చానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వివరాలు అందులో పొందుపరిచానని ఆయన తెలిపారు. పార్టీ ఫిరాయించేరనే అంశానికి సంబంధించి ఆయన తాజాగా మరోసారి వివరణ ఇచ్చారు. తాను ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, మరో కండువా కప్పుకోలేదని ఎమ్మెల్యే కృష్ణమోహన్రెడ్డి స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశారు. కేసీఆర్ను గౌరవించేవారిలో తాను మొదటి వ్యక్తినని, అభివృద్ధి లేకుండా ప్రజలను ఓట్లు అడగలేమని, పార్టీల కన్నా తనకు గద్వాల్ అభివృద్దే ముఖ్యమని అందుకే తాను సీఎంను కలిశానని కృష్ణమోహన్రెడ్డి చెప్పుకొచ్చారు. కేవలం తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మాత్రమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని, పార్టీ మారేందుకు కాదని కొత్త వాణి వినిపించారు కృష్ణమోహన్ రెడ్డి.

# పెద్ద కొడప్గల్:మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా అన్నదానం



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 7 (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో ఆదివారం ప్రాథమిక ఉన్నత పాఠశాల హైస్కూల్ షాదుల్లా హుసేని దర్గా వద్ద మైనారిటీ సోదరులు భక్తి శ్రద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు అనంతరం మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మైనారిటీ సోదరులు మాట్లాడుతూ ఇస్లాం మాసంలో రబి ఆల్ అవ్వల్ మాసాంతం మహమ్మద్ ప్రవక్త జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు మిత్రులు స్నేహితులు ఆత్మీయులతో కలిసి ప్రవక్త బోధించిన సహనం శాంతి దయ కరుణ ఐక్యత వంటి గొప్ప విలువలను గుర్తు చేస్తుందని ప్రవక్త చూపించిన బాటలో నడవాలని తెలిపారు ఈ సందర్భంగా కవ్వాలి ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని మైనార్టీ సోదరులు తెలిపారు ఈ కార్యక్రమంలో మైనారిటీ కమిటీ అధ్యక్షుడు సయ్య జమీర్, ఎస్.కె రషీద్, మొహమ్మద్ రియాజుద్దీన్, ఎస్కె ఖాసీం, జాఫర్ షా, సయ్యద్ పాషా, మమ్మద్ గౌస్, ఎండి మగ్దూం, ఎండి ఖాజా, సయ్యద్ అతిక్, సయ్యద్ ఫెరోజ్, ఎస్.కె లాయక్,ఎండి సమీర్, హనీఫ్ ఖాన్, అహ్మద్ షా, షేక్ అలీ, యాకుబ్ ఖాన్, సయ్యద్ సోహెల్, ఎండి గౌస్ షా, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం నిర్వహించడం అభినందనీయం

**-గుమ్మడిదలలో మిలాద్ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్**




గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): ఐదు సంవత్సరాలుగా మిలాద్ ఉన్ నబీ పర్వదినం పురస్కరించుకొని వాయిస్ ఆఫ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిలో రక్తదానంపై చైతన్యం పెంపొందించడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మిలాద్ ఉన్ నబి పర్వదినం పురస్కరించుకొని.. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో ప్రైవేటు ఫంక్షన్ హాలులో వాయిస్ ఆఫ్ ముస్లిం యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మిలాద్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఆదివారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా రక్తదానం మహా గొప్పదని అన్నారు. ఐదు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ రక్తదానం విశిష్టతను ప్రచారం చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. రక్తదానంతో పాటు వివిధ సమాజసేవ కార్యక్రమాలు చేయాలని ఆయన సూచించారు. రక్తదానం ద్వారా మనిషి శరీరంలో ఆరోగ్యకరమైన మార్పులు చోటు చేసుకుంటాయని తెలిపారు. రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, సిఐ నయీముద్దీన్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు



# మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా శానం నిర్మల

**-మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా చింత చంద్రావతి**

మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):ములుగు జిల్లా మంగపేట మండల నూతన మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఏటునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గీకురు భాగ్య , జిల్లా ఉపాధ్యక్షురాలు కటుకూరి రాధిక సమక్షంలో కాంగ్రెస్ మండల మహిళా నూతన అధ్యక్షురాలుగా శానం నిర్మల, ప్రధాన కార్యదర్శిగా చింత చంద్రవతిని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శానం నిర్మల మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరంలాంటిందని, పేదలకు సన్న బియ్యం,మహిళల సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. త్వరలో మిగిలిన గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దశలవారీగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని శానం నిర్మల అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జయరాం రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధిఅయ్యోరి యానయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు , ప్రచార కమిటీ చైర్మన్ పూజ సురేందర్ బాబు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధంశెట్టి వైకుంఠం, గుట్ట చైర్మన్ ఎర్రంగారి సురేష్, చింత పున్నారావు,బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహారావు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇద్రైతుల్లా, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ ధూళిపాల బాలకృష్ణ, డైరెక్టర్ కొమరం బాలయ్య,కొమరం సారయ్య, యూత్ కాంగ్రెస్ ఎడ్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ సీసీ కెమెరాలతో మరింత భద్రత

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్పూర్, (శుభోదయం న్యూస్): పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న నూతన కాలనీలలో భద్రతను పెంచడంలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపకరిస్తాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని న్యూ సాయి భగవాన్ కాలనీలో రెండు లక్షల రూపాయల సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణతో పాటు నేరగాళ్లను గుర్తించటంలో సీసీ కెమెరాలు పోలీసు శాఖకు కీలకంగా ఉపయోగపడుతున్నాయని అన్నారు. ప్రతీ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవటం ద్వారా నిరంతర నిఘాకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రధాన కేసుల చేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి సీసీ కెమెరాను అనుసంధానం చేసి భద్రతాపరమైన సమస్యలు తలెత్తినప్పుడు క్షణాల్లో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలా నూతన అమలులోకి తీసుకొని వచ్చిందని తెలిపారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్లలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీ ప్రజల కోసం అతి త్వరలో మినీ ఫంక్షన్ హాల్, పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సిఐ నరేష్, సీనియర్ నాయకులు మల్లేష్, బాలరాజు, ప్రమోద్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, కృష్ణ, జగదీష్, దాసు, కాలని ప్రతినిధులు పాల్గొన్నారు





# పీడిత ప్రజల హృదయంలో నిలిచిన ప్రజాకవి పాణిగ్రాహి జయంతి.



ములుగు జిల్లా ప్రతినిధి నారాయణమూర్తి ( శుభోదయం న్యూస్) : సుబ్బారావు పాణిగ్రాహి స్మృతి ఈనాటికి విప్లవోద్యమ ప్రభావంలో ఒకటిగా నిలిచిపోయినది. మానవ జీవితంలో పాణిగ్రాహి వంటి వారు ఉండటం కష్టమే! ప్రజల హృదయంలో చెరగని ముద్ర వేసుకున్న ప్రజాకవి పాణిగ్రహి. 1934 సెప్టెంబర్ 8న శ్రీకాకుళం జిల్లా బార్వాలో పూజారి కుటుంబంలో జన్మించాడు. ఎనిమిదవ తరగతి చదివేటప్పుడు 1953 ఆగస్టు నెలలో గోదావరి నది వరదల వలన నీటిలో కొట్టుకుపోయిన జనం, నిలువ నీడ లేక రోదిస్తున్న రోజులవి. " వినండి బాబు విషాద గాథ గోదావరి నది వరదల బాధ" అంటూ పాట రాసి గొంతెత్తి పాడాడు గోదావరి జల ప్రళయంలో కనిపించకుండా కొట్టుకుపోయారు, తిండికి బట్టకు నోసుకోలేని పరిస్థితి గడపవలసి వచ్చిన పరిస్థితి ప్రజలది,వరద బాధితులకు సేవ చేయటానికి పాట రాసి పాటలు పాడుతూ సహాయక సహకారాలు ప్రజలకు అందించాడు. బొడ్డు పాడు గ్రామానికి పూజారిగా వచ్చాడు అక్కడ తామాడ గణపతి, పంచాది కృష్ణమూర్తి తో పరిచయం పెరిగింది. పాణిగ్రా హి పాఠశాలలు స్థాపించాడు చదువు నోసుకొని వారికి చదువు అందించాలని మంచి సంకల్పంతో ముందుకు సాగాడు. కళ్ళు మండిన పెత్తందారులు, కులోన్మాదులు, మతోన్మాదులు, మునసబులు, జమీందారులు పాఠశాలను మూయించాలని ఇబ్బందులు పెట్టారు. పూజారి గుడిలో ఉండాలి అంటరాని వాళ్లతో నీకేమి పని గుడి అపవిత్రమైపోద్ది అంటూ కులోన్మాదులు, మతోన్మాదులు వాదన పెట్టేవారు. బొడ్డుపాడు గ్రామంలో పూజారిగా చేస్తూ ఆలయానికి వచ్చే భక్తులకు అంద విశ్వాసాలు, మూఢనమ్మకాలు లేకుండా చేయాలన్న పట్టుదలతో కాలచక్రం, విముక్తి, కుంకుమ రేఖ, రిక్షావాలా, మృగజాల్ కొన్ని నాటకాలు వ్రాసి ప్రదర్శించటం మొదలుపెట్టాడు ఈ నాటకాల వలన గ్రామాలలో ప్రజలకు చైతన్యం కలిగించాయి. దీనికి కమ్యూనిస్టులు తోడవడంతో ఆయన ఆలోచనలో కులోన్మా దుల వలన పీడిత ప్రజలు ఎలా బాధలు పడుతున్నారో ప్రేరణ కలిగినది.
జమీందారులు,మునసబులు, భూస్వాములు,పాలకవర్గం పోలీసుల అండతో పేదల భూములను దోచుకుని వాళ్లు ఇష్టానుసారముగా భూములను పట్టా చేసుకునేవారు. భూములు కోల్పోయిన ప్రజలు తిరుగుబాటు చేయకుండా ప్రభుత్వఅండతో పోలీసులతో కొట్టించేవారు. జమీందారు అనుచర గుండాలు 1967 అక్టోబర్31న లేవీ గ్రామంలో పేద రైతుల భూములు బలవంతంగా లాక్కోనగా ఇద్దరు రైతులు తిరగబడగా జమీందారీ గుండాలు వాళ్లను చంపేశారు. జమీందారుల ము నసబుల ఇండ్లపై పేదలు తిరుగుబాటు చేశారు, భూస్వాములు లాక్కున్న భూములు, జమీందారుకు, మునసబులకు ప్రభుత్వం అండగా ఉండి భూములు కోల్పోయిన పేదలను విచ్చలవిడిగా కొట్టి ఆరు నెలలు భూస్వాములకు కాపలా కాశారు పోలీసులు. " దేశమంతా ఘన సంపద వీసమంతా మాకు అందదు ఆశపోతులంత సేరి దోసుకుపోతున్నారు. " అంటూ ఆవేదన చెందిన పాణిగ్రాహి. పాణిగ్రాహి రాసిన అరుణ కిరణాలు, అగ్ని కణాలు రచన సంపుటాలు మరింత ప్రాచుర్యం చెందినాయి. ఈ రచనలు రివిజనిజానికి వ్యతిరేకంగా రైతుల పోరాటా నికి ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచాయి. సుబ్బారావు పాణిగ్రాహికి తెలుగుతోపాటు ఇంగ్లీష్, ఒరియా, బెంగాలీ భాషలు వచ్చు. తెగింపు సంఘం పెట్టి ఎందరో యువకులను ఉద్యమంలోకి లాగాడు సాధారణ ప్రజలు పనిచేస్తూ పదం పాడే వ్యవహారిక భాషలో సృజనాత్మకత రచనలను రూపొందించాడు. రాజకీయ సభలో చురుకుగా పాల్గొని ప్రజల ఆదరణ పొందాడు. 1968 డిసెంబర్ 14వ తారీఖున ఒక గ్రామంలో జానపద కళ కార్యక్రమం చేస్తున్న జానపద కళాకారుల పై జమీందారు గుండాలు దాడి చేసి కొట్టారు సుబ్బారావు పాణిగ్రాహికి ఆ దాడుల గురించి తెలియడంతో ప్రజలతో కలిసి జమిందారు రాజభవనం ముందు నిరసన సభ నిర్వహించి జమీందారు దుర్మార్గాన్ని బహిర్గతంగా ప్రజలకు వివరించాడు గుండాలు ఆయనపై ఆయుధాలతో దాడి చేయగా వందలాది పేద ప్రజలు దాడిని అడ్డుకొని జమీందారు పై తిరగబడి జమీందారును చంపేశారు. ఆయన రాసిన గీతాలు" ఎరుపంటే కొందరికి భయం భయం, కష్టజీవులం మేము కమ్యూనిస్టులం అవునన్నా కాదన్నా అదే ఈస్టులం, ఓ అరుణ పతాకమా సేగోనుమా రెడ్ సెల్యూట్ అనే గీతం ప్రజల్లో కదరాడుతుంది ప్రజా సమక్షంలో ఆయన జయంతిని జరుపుకుంటున్నారు.

# ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉద్యమ యోధుడు

## -ఇటిక శ్రీకిషన్ మాదిగకి జన్మదిన శుభాకాంక్షలు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మటి శివకుమార్ (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 7: మాదిగ దండోరా ఉద్యమంలో గత 20 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తూ,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారికి అత్యంత నమ్మకమైన ఉద్యమకారుడుగా కొనసాగుతు, వర్గీకరణ సాధించి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించిన మహోన్నత నేత,,
అనేక మిలిటెంట్ పోరాటాలకు నాయకత్వం వహిస్తూ జైల్ నిర్బంధాలను అనుభవించి పోలీసుల అక్రమ అరెస్టులను ఎదుర్కొన్న ధీరుడు,,కంటోన్మెంట్ నియోజకవర్గం లో పేద వర్గాలకు మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన అన్నా అంటే నేనున్నానని ప్రజల పక్షాన నిలబడే ప్రజా గొంతుక,,మాదిగలకు మాదిగ ఉప కులాలకు.వర్గీకరణ ఫలాలు రాజ్యాంగబద్ధంగా సమన్యాయం జరగాలని కొట్లాడిన హక్కులనేత, జిల్లాలో దళితులకి గాక అన్ని వర్గాలకు అండగా నిలబడుతూ ప్రజా నాయకుడిగా పేరు పొందిన ప్రజాస్వామ్యం వాది,నేటి యువతరానికి స్ఫూర్తివంతమైన ఆదర్శవంతమైన సుపరిచిత పోరాటనాయకులు,,తను శ్వాస ఉన్నంతకాలం ఆశయం కోసం మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో ప్రయాణించడమే ప్రథమ కర్తవ్యం గా భావించే జీవితాన్ని దళిత సమాజం కోసం అంకితం చేసిన మహాజన నేత,,ఇటుక స్త్రీ కిషన్ మాదిగ ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు,



## మా గురువులకు వందనాలు -సిబిఐటి ఎన్ఎస్ఎస్

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): విద్యా వెలుగులైన గురువులకు హృదయపూర్వక వందనం అర్పిస్తూ, సిబిఐటి ఎన్ఎస్ఎస్ యూనిట్ వినూత్నంగా “మనకోసమే కలలు కనిపించిన వారికో నివాళి” శీర్షికతో గురుపూజోత్సవాన్ని నిర్వహించింది.
ఈ సారి ‘ఔట్ ఆఫ్ సిలబస్’ అనే ప్రత్యేక అంశంతో జరిగిన వేడుకలో పాఠ్యపుస్తకాలు, టైమ్‌టేబుల్ పరిమితులను దాటి, బోధనలోని అసలు విలువలను %-% అనుబంధం, మానవత్వం, వ్యక్తిత్వ వికాసాన్ని %-% ప్రతిబింబించారు.
అసెంబ్లీ హాల్లో ఆరంభం : ఈ కార్యక్రమానికి సిబిఐటి వైస్ ప్రిన్సిపల్ (అడ్మినిస్ట్రేషన్) డా. రవీందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ (అకాడెమిక్స్) డా. కృష్ణవేణి, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ డా. లింగారెడ్డి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. బి.ఆర్. శ్రీధర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు. వారందరూ మనసులోని కృతజ్ఞతా భావంతో గురువులను గౌరవించారు.
‘ఔట్ ఆఫ్ సిలబస్’ శైలిలో వందనం : వేడుకలు సాంప్రదాయ కళారూపమైన కూచిపూడి నృత్యంతో ప్రారంభమయ్యాయి. కథ చెబుతూ బోధించే ఈ నృత్యం, గురువులు జ్ఞాన సంస్కృతిని కాపాడుతూ ముందుకు తీసుకెళ్లే పాత్రకు ప్రతీకగా నిలిచింది.
ఆపై విద్యార్థులు భావోద్వేగభరిత ప్రసంగాలు, షాయరిలతో తమ గురువుల పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తిగత అనుభవాలను పంచుకోవడంతో సభలో హర్షధ్వానాలు మార్మోగాయి.
ప్రత్యేకంగా, గురువులను ‘ఔట్ ఆఫ్ సిలబస్ గేమ్స్’లో పాల్గొనిపించడం ఈ వేడుకలో కొత్త ఆకర్షణగా నిలిచింది. బాలసహజ ఉత్సాహంతో పాల్గొన్న ఉపాధ్యాయుల ఆటలు, విద్యార్థి-గురువు మధ్య సంబంధాన్ని మరింత హృద్యంగా మార్చాయి.
సన్మానం %-% కృతజ్ఞతా క్షణం : కార్యక్రమంలో భాగంగా, సిబిఐటి అభివృద్ధికి విశేష సేవలందించిన అధ్యాపకులను సన్మానించారు. ఈ సత్కారాలు గురువుల నిరంతర త్యాగం, అంకితభావానికి ప్రతీకగా నిలిచాయి.
పుష్పగుచ్ఛాలు, కృతజ్ఞతా మాటలు, గాఢమైన చప్పట్లు %-% అన్నీ కలిపి ఈ వేడుకను మరపురాని అనుభూతిగా తీర్చిదిద్దాయి.
కేవలం వేడుక కాదిది : ఈ గురుపూజోత్సవం వెనుక స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ డా. లింగారెడ్డి మరియు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. బి.ఆర్. శ్రీధర్ మార్గదర్శకత్వం ఉంది. వారి ప్రోత్సాహంతో సిబిఐటి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇటువంటి ఆనందకమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సాంప్రదాయ శైలికి భిన్నంగా, ఈ వేడుక భావోద్వేగ అనుబంధం, పరస్పర గౌరవంపై దృష్టి పెట్టింది.
ఒక వారసత్వం : “మనకోసమే కలలు కనిపించిన వారికో నివాళి” వేడుకలో ప్రతి చిరునవ్వు, ప్రతి ప్రదర్శన, ప్రతి అనుభూతి ఒక విషయం స్పష్టంచేసింది %-% బోధన అనేది ఉద్యోగం కాదు, అది ఒక వారసత్వం.
సిబిఐటి ఎన్ఎస్ఎస్ అనుసరిస్తున్న సానుభూతి, విద్య, సాధికారత విలువలలో ఈ గురుపూజోత్సవం మరో అందమైన అధ్యాయం అయింది.



# వినాయక నిమజ్జనానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేశాయి

## -టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ర రావు



రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 7:- మెదక్ జిల్లా రామాయంపేటలో వినాయక నిమజ్జనం కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేశాయని ఆదివారం నాడు టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రబాత రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు,మున్సిపల్ అధికారులు,రెవెన్యూ సిబ్బంది, ఎలక్ట్రిక్ విభాగం,హెల్త్ డిపార్ట్మెంట్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు,ఆర్డీవో,కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరు సమన్వయంతో సహకరించడం వల్లే సర్వాయి కుంట వద్ద నిమజ్జనం ఘనంగా నిర్వహించగలిగామని తెలిపారు. ముఖ్యంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో సర్వాయి కుంట వద్ద జేసీబీలతో లెవెలింగ్ పనులు పూర్తి చేసి,వినాయక నిమజ్జనానికి అన్ని సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు సర్వాయి కుంట వద్ద టెంటులు వేసి ఆశా వర్కర్లు,హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మున్సిపల్ కార్మికులు అక్కడే తిష్ట వేసి సమర్థవంతంగా ఏర్పాట్లు నిర్వహించారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఎవరూ చేయని పనులు మేము చేసి చూపిస్తున్నాం ప్రజల సంక్షేమమే మా లక్ష్యం. ప్రజలు బాగుంటేనే మేము బాగుంటామని స్పష్టం చేశారు. అలాగే రాబోయే దుర్గామాత నవరాత్రుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని,బతుకమ్మ సంబరాలకు చెరువుల వద్ద తగిన ఏర్పాట్లు చేసి మహిళలు సంతోషంగా ఆటపాటలు ఆడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. ఈ సంవత్సరం గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లను చూసి స్థానిక పట్టణ ప్రజలు అధికారులను ప్రజాప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్ ఎస్సై బాలరాజ్ మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్లు సుందర్ సింగ్.దేమే యాదగిరి.చిలుక గంగాధర్.బోర్ర అనిల్ కుమార్.పార్టీ నాయకులు అల్లాడి వెంకటేష్,పోచమ్మల అశ్విని శ్రీనివాస్.చింతల స్వామి.తొంటవాలి యాదగిరి బిజెపి నాయకులు శంకర్ గౌడ్ చింతల శేఖర్ అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు టార్పాలిన్లు అందజేసిన ఇక్షణ ఫౌండేషన్ సానీక్ష ఫౌండేషన్



రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 7:- భారీ వర్షాల కారణంగా ఇండ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు సహాయంగా ఆదివారం నాడు హైదరాబాద్‌కు చెందిన ఇక్షణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజశేఖర్ రెడ్డి,సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ,మహేష్ సౌజన్యంతో హెల్పింగ్ హ్యాండ్ హైదరాబాద్ వారి సహకారంతో చిన్నశంకరంపేట మండలం రామాయపల్లి రామాయంపేట మండలం సదాశివనగర్ తండా,తోనిగండ్ల గ్రామానికి చెందిన నారాయణ తండా ప్రాంతాల్లో నివసించే బాధితులకు తార్పాలిన్ షీట్లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నిరుపేదలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ఎల్లప్పుడు మీ ఫౌండేషన్ ముందుకెళ్లాలని హర్షం వ్యక్తం చేస్తూ వారిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సూపరెండేట్,కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి,రవి తేజ,ఇక్షణ ఫౌండేషన్ సభ్యులు రాజు శ్రీకాంత్ కిరణ్ శ్రీను గ్రామస్తులు శ్రీకాంత్ వినోద్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో మరింత నిబద్ధతతో పనిచేస్తా : షేక్ నయీమ్

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 7: గణేశ మండపాలను సందర్శించే అవకాశం కల్పించి, సన్మానించిన గణేశ్ మండప నిర్వాహక సంఘాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానీ అని షేక్ నయీమ్ సామాజిక కార్యకర్త స్థాపకులు, క్రీయా సంఘ్ సొసైటీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ గౌరవం నాకు ఒక గొప్ప ప్రేరణ.సమాజ సేవలో మరింత నిబద్ధతతో పనిచేయడానికి ఈ గుర్తింపు నాకు ఉత్తేజం కలిగించిందని పేర్కొన్నారు.



# ఉత్తమ అవార్డు గ్రహీత ఎమ్మిగనూరు టౌన్ సిఐ శ్రీనివాసులు

**- అభినందించిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు**

ఎమ్మిగనూరు

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మిగనూరు టౌన్ నందు సిఐ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు కి ఉత్తమ పోలీస్ అవార్డు గ్రహీతగా అందుకున్నందుకు నేడు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జిబాబు మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ నాయకులు శాలువతో పుష్పగుచ్చము ఇచ్చి అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జి బాబు మాదిగ మాట్లాడుతూ.భారత దేశంలో ప్రతి ఒక్క భారతీయుడికి వారు స్వేచ్ఛ భావ ప్రకటనలు ప్రకారం వారికి నచ్చిన సేవలను చేసుకోవాలని భారత రాజ్యాంగం తెలియజేస్తుంది. అయితే కర్నూలు జిల్లా ఎమ్మిగనూరునియోజకవర్గంలో గత నెల 29 వ తేదీనాడు మూడు రోజులు వినాయక నిమజ్జన కార్యక్రమం కుల మతాలుకు అతీతంగా నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకున్నారు. 31 వ తేదీన మరల కొంతమంది ఎమ్మిగనూరు టౌన్ లో ఒక చిన్న టెంపుల్ నందు పెట్టిన వినాయకుని నిమజ్జనానికి డీజే ర్యాలీకి అనుమతి లేకుండా, వ్రాంగు రూట్ మ్యాప్ ద్వారా మైనార్టీలు ఆలయాల దగ్గర అల్లర్లు సృష్టించాలని, ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తూమరొక సామాజిక వర్గాలకు ఇబ్బందులు కలిగిస్తూ అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నం చేస్తే,ఆ గొడవలను ఎమ్మిగనూరు టౌన్ పోలీస్ సిబ్బంది వారు చాకచక్యంగా గొడవలను జరగకుండా, ప్రశాంతమైన వాతావరణంతో అదుపు చేయడం జరిగింది. అంతటితో ఎమ్మిగనూరు టౌన్ ప్రజలందరూ ఊపిరి పీల్చుకొని ప్రశాంతంగా జీవిస్తున్నారు. ఇటువంటి సంఘటనలను జరగకుండా అరికట్టినందుకు, తన వృత్తి ధర్మాన్ని ప్రదర్శించిన సీఐ గాపై కొన్ని దుష్ట శక్తులు బురద చల్లడానికి ప్రయత్నించాయి కానీ టౌన్ ప్రజలు అరిచేతితో సూర్యుని అడ్డుకోలేరు న్యాయం వృత్తి ధర్మం ఎక్కడ దాచిన దాగదని ఆ దేవుడే నిరూపించాడని ఎమ్మిగనూరు టౌన్ ప్రజలు మాట్లాడుకుంటున్నారు అందుకుగాను కర్నూలు జిల్లా కలెక్టర్,ఎస్పీ చేతుల మీదుగా ఎమ్మిగనూరు టౌన్ సిఐ శ్రీనివాసులు ఉత్తమ పోలీస్ అవార్డు గ్రహీతగా అందుకోవడం అభినందనీయమని. ఇటువంటి పోలీసు వారు



ఉండడం వల్లే ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని మాట్లాడి, రాబోయే రోజుల్లో చట్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న సిఐ కి జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం అండగా ఉంటుందని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు మద్రి గుంటెప్ప మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ మహిళా అధ్యక్షురాలు కదిరి కోట పద్మక్క మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ ఇన్చార్జి కదిరి కోట రాజ్ కుమార్ మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజ్ మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి నడిమిగేరి నాగరాజ్ మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ గోనెగండ్ల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి సంపద సృష్టించి సేవలందించండి ..

వివిధ రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు వీలుగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం ఉన్న యువతను తయారు చేసేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 33 శాతం పచ్చదనాన్ని 50 శాతానికి పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆయా దేశాల పేర్లను సూచించేలా పార్కులతో సుందరీకరణ చేపడుతున్నట్టు వెల్లడించారు.

ఆంధ్రాప్రెన్యూర్స్ పేరు నిలబెట్టండి

యువ పారిశ్రామికవేత్తలు కొత్త రంగాల్లోకి అడుగుపెట్టి సత్తా చాటాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం నడుపుతున్న సంస్థలను మరింత వృద్ధిలోకి తేవాలని.. ఆంధ్రా ప్రెన్యూర్స్ అనే పేరు నిలబెట్టాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రభుత్వం రూపొందిస్తున్న పాలసీలను వినియోగించుకుని అంతర్జాతీయ స్థాయికి తమ సంస్థలను తీసుకెళ్లాలని సీఎం అన్నారు. ఏ పరిశ్రమకైనా, వ్యాపారానికైనా విశ్వసనీయతే ముఖ్యమని దానిని నిలబెట్టుకునేందుకు నిరంతరం శ్రమించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047కు అనుగుణంగా రాష్ట్రంలో పారిశ్రామిక ఎకో సిస్టంను కూడా సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ భరత్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన యువ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# పట్టణ కోశాధికారి గా నియమితులు అయిన విజయలక్ష్మి

**-శుభాకాంక్షలు తెలిపిన దళిత బహుజనులు ఎమ్మెల్యేబివి,కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విజయ లక్ష్మి**

ఎమ్మిగనూరు అభిమానులుప్రతీ ఒక్కరు ప్రాణం పెట్టి పార్టీ కోసం పనిచేయాలని విజయలక్ష్మి పిలుపుదళిత బహుజనులు శ్రేయస్సే బి వి లక్ష్యంవిజయలక్ష్మి

అతి ప్రధాన మైన కోశాధికారి పదవి దళిత మహిళలలు కి ఇవ్వడం చరిత్ర లో తొలిసారిఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విజయలక్ష్మి మరియు దళిత బహుజనులుయమ్మిగనూరు నియోజకవర్గం నూతన పట్టణ కమిటీ లో అతి ప్రధాన కోశాధికారి పదవిని విజయలక్ష్మికి ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం అని దళిత బహుజనులు తెలిపారు. శుక్రవారం విజయలక్ష్మి నివాసానికి అభిమానులు నాయకులు చేరుకొని బాణాసంచా తో భారీ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విజయలక్ష్మి మాట్లాడుతూ ఇకపై ప్రతీ పల్లె వాడ వాడల తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని ప్రాణం పెట్టి పార్టీ శ్రేయస్సు కు పని చేయాలనీ పిలుపు ఇచ్చారు. ఎక్కడ ఏ కార్యకర్తకు అపద వచ్చిన భయపడద్దు అని తెలిపారుగౌరవనీయులు ఎమ్మెల్యే జయనాగేశ్వరెడ్డి నాయకత్వం ఒక ప్రత్యేకమైనది అని అసలసిసలైన పార్టీ పోరాట పటిమ గల నాయకుల ను పదవులలో నియామకం చేస్తున్నప్పుడే భవిష్యత్ లో పార్టీ పటిష్టత ఎలా ఉంటుందో అందరికి అర్థం అయింది అని విజయలక్ష్మి తెలిపారు.పార్టీ చేసి ప్రతీ కార్యక్రమాన్ని పథకాలను ప్రజల్లోకి తీసుకోని వెళ్లడమే ధ్యేయంగా సైనికులు లాగా పని చేద్దాం అని పిలుపు ఇచ్చారు. దళిత బహుజనులకు పార్టీ పదవులలో సమూచిత స్థానం కల్పించడం అంటే అది బి వి కుటుంబం కె సాధ్యం అని తెలిపారు. పార్టీ కి ఎమ్మెల్యేకి నిబద్దులై పని చేస్తాం అని క్రమశిక్షణ తో మేలుగుతాం అని తెలిపారు. మహిళ లు శాలువా తో



పూలమాలల తో సన్మానించారు.ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి కి ముఖ్య నాయకులు శేఖర్ అన్నకి సీనియర్ నాయకులకు పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.కార్యక్రమం లో పార్టీ అభిమానులు దళిత బహుజనులు మైనారిటీ లు పాల్గొన్నారు.

## జిల్లేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు:-

రేపల్లె

నగరం మండలం జిల్లేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారాన్ని పురస్కరించుకొని అర్చకులు శానం సౌభాగ్య రావు స్వామివారికి అష్టోత్తర శతనామ పూజ తులసీదళార్చన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించిన వారు దిడ్ల చినబాపిరెడ్డి జ్ఞాపకార్థం ఈశ్వరమ్మ కుమార్తెలు ఉమా మానస లోహిత గార్లు ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం .. ప్రిన్సిపాల్ రవిచంద్ర కుమార్

రేపల్లె

రేపల్లె, శ్రీ ఏ బి ర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలో అతిథి అధ్యాపకుల నియమకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా. టి సి రవి చంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్, జంతుశాస్త్రం కంప్యూటరు సైన్స్ విభాగాల నందు ఖాళీలు ఉన్నట్లు తెలియ చేశారు. సంబంధిత సబ్జెక్టు నందు పి. జి లో 55% శాతం మార్కులు కలిగి ఉన్న వారు అర్హులు. ఎస్సీ ఎస్టీ . అభ్యర్ధులకు 50% మార్కులు ఉండాలి. నెట్.. సెట్... ఎస్ ఎల్ ఈ టి.. పీహెచ్. డి.. ఉన్న అభ్యర్థులకి ప్రాధాన్యత ఇవ్వబడును అని తెలియచేసారు. అర్హత కలిగిన అభ్యర్థులు 10-09-2025 న ఉదయం 11 గంటలకు ఒరిజినల్ సర్టిఫికేట్ ల తో కళాశాల లో జరిగే ఇంటర్వ్యూకి హాజరు కావాలి అని ప్రిన్సిపాల్..తెలియచేశారు.

## రేపల్లె విద్యుత్ శాఖ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావుకు అభినందనలు సత్కారం

రేపల్లె.

రేపల్లె ఏపీఎస్పీడీసీఎల్ టౌన్ ఏఈగా మోర్ల కోటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు.

ఈ.సందర్భంగా రేపల్లె ఎలక్ట్రిసిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాసరి శ్యామ్ సుధాకర్ రావు విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పరిశ వెంకటేశ్వరావు , రేపల్లె నియోజకవర్గం గౌడ సంఘం కన్వీనర్ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు ప్రముఖ సామాజికవేత్త రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్. చెన్ను నాగమల్లేశ్వరరావు శారద ఐటిఐ కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ విద్యుత్ సిబ్బంది కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు ఘనంగా సత్కరించారు . కోటేశ్వరరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు..



## ట్రాక్టర్ కు నిప్పు పెట్టిన దుండగులు

అస్పరి

మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో ఆగి ఉన్న ట్రాక్టర్ కు దుండగులు నిప్పు పెట్టారు.స్థానికులు తెలిపిన వివరాల మేరకు శుక్రవారం రాత్రి సుమారు 1 గంట 30 నిమిషాల ప్రాంతంలో ఆగి ఉన్న ట్రాక్టర్ కు దుండగులు నిప్పు పెట్టారని,అంతలోనే మంటలు ఎగిసిపడడంతో గ్రామస్తుల సహాయంతో బాధితుడు గాధి లింగప్ప ఆర్పి వేయగా,ట్రాక్టర్ ఇంజన్ పాక్షికంగా దెబ్బతిని ప్రాణ నష్టం తప్పింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు.

## లక్ష రూపాయలకు పలికిన సింగుపురం లడ్డు



పాతపట్నం

పాతపట్నం మండలం సింగుపురం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. ప్రతి సంవత్సరం దూర ప్రాంతంలో ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొని తమ భక్తిని చాటుకుంటారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా వినాయకుడి మీద భక్తితో కొంతమంది భక్తులు గణేష్ మాల ధరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఈ సంవత్సరం వినాయకుడి లడ్డూ వేలం పాటలో శ్రీరామ్ బైరెగి లక్ష నాలుగు వేల రూపాయలకు వినాయకుని ప్రసాదాన్ని దక్కించుకున్నారు. గ్రామంలో ఉన్న పెద్దల నుండి పిల్లల వరకు వినాయక ఉత్సవాల్లో పాల్గొని వినాయకునికి ఘనంగా సాగనంపారు.

# హిందూ ధర్మం శ్రేష్ఠమైనది

**- బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ :-**



రేపల్లె

సమరసత సేవా ఫౌండేషన్ రేపల్లె మండల కమిటీ సమావేశం రేపల్లె ఒకటో వార్డు ఎస్టీ కాలనీ సీతారామాలయంలో మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు అధ్యక్షత న జరిగింది.జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని ధర్మాలలో హిందూ ధర్మం శ్రేష్టమైనది అని అలాంటి ధర్మాన్ని మండల కమిటీ సభ్యులు హిందువుల లో కుల భేదాలు లేకుండా ఐక్యత సాధిస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు.జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో , 13 వ తేదీ రెండవ శనివారం సత్సంగం , 17 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు. 7తేదీలో భాద్రపద శుద్ధ పౌర్ణమిన చంద్రగ్రహణం ఉన్నందున 8వ తేదీ అన్ని దేవాలయాల్లో సామూహిక హారతులు మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమం లో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు చింతల మురళీకృష్ణ జంగం శ్యాంప్రసాద్ సొంటి బాబురావు నంబూరు వేణు రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## నల్ల బ్యాడ్జిలతో సచివాలయ ఉద్యోగుల నిరసన

పత్తికొండ

పత్తికొండ :పత్తికొండ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఆదేశాల మేరకు పత్తికొండ, తుగ్గలి మండలాల్లోని సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న అస్తవ్యస్త నిర్ణయాలు, వాలంటీర్ల విధులను ఉద్యోగులకు కేటాయించడం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పత్తికొండ ఎంపీడీఓ కవితకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు.



## ప్రభుత్వ వైఫల్యంతోనే యూరియా కొరత .

**- ఏపీ రైతు కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జమలయ్య..**

రేపల్లె..

రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యంతోనే యూరియా కొరత ఏర్పడిందని, ఆంధ్ర ప్రదేశ్ కౌలురైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి జమలయ్య ఆరోపించారు. స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్న రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడం దుర దృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసిన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో లేక రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ప్రభుత్వం యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని చెప్పటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు వద్ద రైతులు ఎరువులు కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. సాధారణంగా రైతులు ఒక ఎకరానికి రెండు యూరియా కట్టలు వేస్తారని పంట పొట్ట దశలో ఉన్న సందర్భంగా యూరియా కొరత ఏర్పడటంతో రైతులు విలవిలలాడిపోతున్నారని అన్నారు. మరో ప్రక్క ప్రభుత్వ వైఫల్యాన్ని ఆసరాగా చేసుకుని యూరియా, ఫెర్టిలైజర్స్ విక్రయించే వ్యాపారులు రూ. 266 రూపాయలకు అమ్మాల్సిన యూరియాను రూ.300 నుంచి రూ.400 రూపాయల వరక బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. కేంద్రం నుండి యూరియాను రాబట్టటంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. 10 శాతం ఎరువుల వాడకం తగ్గించాలని సీఎం చంద్రబాబు నాయుడు చెబుతుండగా, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాత్రం యూరియా వాడకం తగ్గించామని చెబుతూ తగ్గించిన యూరియా సబ్సిడీ మొత్తాన్ని రైతు ఖాతాలో జామ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత 20 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా యూరియా కొరత రావటం రాష్ట్రాల వైఫల్యం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియాని అందుబాటులోనికి తీసుకురావాలని కోరారు. ఈనెల 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా యూరియా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు జీ.బాలాజీ, పి. నాగాంజనేయులు పాల్గొన్నారు.



# ఏనుగుల దాడులను అరికట్టేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

## -జిల్లా రైతు అధ్యక్షుడు ఉమాపతి నాయుడు



పలమనేరు, సెప్టెంబర్, 6 :
పలమనేరు నియోజకవర్గంలో ఏనుగుల దాడులను అరికట్టేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేపట్టి ఏనుగుల వలన జరిగే పంటనష్టాలకు ప్రభుత్వం ఇస్తున్న పంట నష్ట పరిహారాన్ని ఇంకా పెంచాలని.జిల్లా రైతు నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ. అటవి సమీపాన గల ప్రాంతాల్లో ఏనుగుల దాడుల వలన పంటనష్టాలతోపాటు పొలాల వద్ద నివాసముంటున్న ఇళ్ళను.పశువుల షెడ్డును ధ్వంసం చేయడమే కాకుండా మూగజీవాలను సైతం లెక్కచేయక చంపేస్తున్నాయి ఇదేకాకుండా వ్యవసాయ పరికరాలు బోరుపైపులైను కూడా ధ్వంసం చేసి నష్టం కలిగిస్తున్నాయి.రైతులు పంట పెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి వేసిన పంటలపై పగటిపూట వేలకొలది కోతుల బెడదలు. రాత్రిపూట గుంపులవారిగా ఏనుగులతోపాటు అడివి పందుల బెడదలతో వేసిన పంటలు చేతికిందక పూర్తిగా నష్టపోతున్నారు కొన్ని ప్రాంతాల్లో అడివి జంతువుల బెడదలకు తట్టుకోలేక ఈ వ్యవసాయమే వద్దని బీడు భూములుగా వదిలేస్తున్నారు.రైతులకు పంటలే వారి కుటుంబ జీవనాధారం. రైతులు నిరంతరం కాయకష్టంతో అష్టకష్టాలు పడి పంటలు వేస్తే పంట చేతికొచ్చేసమయాన ఏనుగులదాడులు కోతులు మరోపక్క అడవి పందులు.జింకలు వీటివలన పూర్తిగా నష్టపోయి అప్పులపాలై అలమటిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏనుగుల వలన జరిగే పంటనష్టాలకు ఇస్తున్న నష్టపరిహారాన్ని ఏనుగుల తోపాటు అడివి జంతువులన్నిటికి వర్తింపజేయాలి.అడవి సమీపంలోని ప్రాంతాల్లో అడివి జంతువుల బెడదలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అలాంటి చోట రైతుల పంటపొలాలపై ఏనుగులు రాకుండా అటవి సమీపాన గల వ్యవసాయ పొలాలకు ఇద్దరు ముగ్గురు కలిసి రైతుల పొలాలకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు అటవి శాఖ అధికారుల ఆమోదమేరకు వంద శాతం పూర్తి సబ్సిడీతో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అటవి సమీపాన గల రైతుల పంటలకు పూర్తి రక్షణ కల్పించాలని. అదేవిధంగా అడవి సరిహద్దుల్లో ఏనుగులతోపాటు అడివి జంతువులు పంటపొలాలపై రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఇప్పటి వరకు పెండింగులో ఉన్న ఇందిరానగర్ కాలనీ నుంచి. గుడి యాత్తం రోడ్డు మీదుగా కాలవపల్లి చెక్ పోస్ట్ కు అవతల చెత్త పెంట వరకు సోలార్ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతంలోని రైతులు కోరుతున్నారు.ప్రస్తుతం ఈ మద్య కాలంలో ఏనుగుల వలన జరిగిన లక్షల్లో పంటనష్టాలు జరిగితే కొండంత నష్టానికి ప్రభుత్వం ఇస్తున్నది గోరంత.ఈ పరిహారం ఎక్కడికి సరిపోదు కుంకీ ఏనుగుల ప్రాజెక్టు వద్ద ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు.కానీ రైతులు నిరంతరం అలుపెరుగక అష్టకష్టాలు పడి దేశ ప్రజానికానికి మూడు పూటలా అన్నం పెట్టే ఇలాంటి రైతన్నపై కనికరం చూపక చాలీచాలని పరిహారంతో ఏదో కొంత ఇచ్చి మేము ఇచ్చామని చేతులు దులపుకుంట్టున్నారే కానీ నష్టమైన పంటలకు సరిపడు పరిహారం మాత్రం అందడంలేదు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రస్తుతం ఇస్తున్న నష్టపరిహారాన్ని మీరెంత పెంచి పెండింగులో ఉన్న ప్రాంతాలను గుర్తించి సోలార్ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటు చేపట్టాలని కోరారు

# గరుడ వాహనం తయారీకి అనుమతులు ఇవ్వండి -ఆలయ సలహా సభ్యులు.

నగరి సెప్టెంబర్ 6 స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానము ఆధీనంలోనున్న శ్రీదేవి భూదేవి సమేత కరియమాణిక్య స్వామి ఆలయంలో దాతల సహకారంతో గరుడ వాహనం సిద్ధం చేయడానికి టీటీడీ వి. ఆర్.నాయుడు సంసిద్ధత వ్యక్తము చేశారని ఆలయ అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గరుడ వాహనం సిద్ధం చేసి ఇవ్వడానికి దాతలు ముందుకు వస్తున్నారని ఈ దైవ కార్యమునకు టీటీడీ నుంచి అనుమతులు ఇప్పించాలని.ఈ నెల 3వ తేదీన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ని ఆయన నివాసంలో కలవడం జరిగిందన్నారు.వెంటనే స్పందించిన ఆయన టీటీడీ వారికి లేఖద్వారా సమాచారం అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సూచించడంతో టీటీడీ పాలక మండల అధ్యక్షుడు కార్యాలయం నుండి నుంచి ఆహ్వానం అందిందని ఈ మేరకు శనివారం టీటీడీ చైర్మన్ ని కార్యాలయంలో కలిశామన్నారు.సానుకూలంగా స్పందించిన ఆయన వెంటనే తగు చర్యల నిమిత్తం జేఈవోకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. గరుడ వాహనాన్ని దాతల ద్వారా తయారు చేసి ఇవ్వడానికి వీలున్నంత తొందరగా కి సహకరించాలని జెఈఓ నకు సిఫార్సు చేశారు . ఆయన సహకారం మరువలేనిదన్నారు.త్వరలో గరుడ వాహనాన్ని సిద్ధం చేసి ఆలయానికి అందిస్తామన్నారు.దీంతో ఆలయానికి పంచలోహ గరుడవాహనం లేదన్న కొరత తీరిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సలహా సభ్యులు జ్యోతినాయుడు, ఆనం సురేష్ నాయుడు,జి రాజ శేఖర్,ఎన్సీ శేఖర్, మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మిధున్ రెడ్డికి మధ్యంతర బెయిలు పట్ల వైకాపాలో ఆనందోత్సవం



చౌడేపల్లి సెప్టెంబర్ 6 ¯ లిక్కర్ కేసులో జైలు జీవితం అనుభవిస్తున్న రాజపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటరెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం పట్ల మండల వైకాపాశ్రమంలో ఆనంద ఉత్సాహం నెలకొని ఉంది ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌడేపల్లి జడ్పిటిసి దామోదర్ రాజు మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి తదితరుల సమక్షంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం ఎప్పటికైనా దర్మం గెలుస్తుందని తమ నాయకుడు పెద్దిరెడ్డి మిధున రెడ్డి కడిగిన ముత్యంలో బయటకు వస్తారని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు బెయిల్ మంజూరు చేయడం పట్ల బాణాసంచా పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అల్తాఫ్ సాదిక్ భాషా రుక్మిణమ్మ బ్యాంకు రెడ్డప్ప శ్రీరాములు భాస్కర్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హిందూ ముస్లిం కలిసికట్టుగా వినాయక నిమజ్జనం

పూతలపట్టు సెప్టెంబర్ 6( పూతలపట్టు మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో 11 రోజులుగా వినాయకుడిని ప్రతిష్టించి ఆదివారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. హిందూ ముస్లిం తేడా లేకుండా వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. 11 రోజులు పాటు ప్రసాదాలు పంచిపెట్టారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. వినోదం కోసం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. మేళ తాళాలు బాణా సంచాలో. డీజే నృత్యాలతో హిందూ ముస్లిం రంగులు చల్లుకుంటూ పూతలపట్టు పురవీధుల్లో ఊరేగించారు. హిందూ ముస్లిం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# కోలాహలంగా శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి కి సామూహిక పూజలు

## -వైభవంగా గృహాల్లో అనంతవ్రత పూజలు



బైరెడ్డిపల్లి సెప్టెంబర్6కలియుగంలో సమస్త మానవుల పాపాలను పోగొట్టి సకల సంపదలను ఇచ్చే శ్రీ అనంతపద్మనాభ స్వామి వ్రతాన్ని విశ్వాస నామ సంవత్సరం భాద్రపద శుక్ల చతుర్దశి శనివారం మండల కేంద్రమైన బైరెడ్డి పల్లెలో పురోహితులు మురళీధర్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు వారు తమ ఇండ్లలో మంటపాలను ఏర్పాటు చేసి అందులో కళాశాలలో అనంత పద్మనాభుని ప్రతిష్టించుకుని ధూప దీప పంచామృత అభిషేకాలతో నైవేద్యాలతో స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. ముత్తైదువులను పిలిచి వాయనాలు ఇచ్చారు. అలాగే బైరెడ్డిపల్లి లోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలోని శ్రీ సత్యనారాయణ స్వామి ఉప ఆలయం వద్ద శ్రీ ఆనంతపద్మనాభ స్వామి వ్రత పూజాలను సామూహికంగా పరిపాటి కుటుంబీకులు చే అర్చకులు రామకృష్ణమాచార్యులు శాస్త్రోక్తం గా చేయించారు. ఆకుటుంభంలకు చెందిన భార్య,భర్తలు భక్తి శ్రద్ధలతో పూజలు చేపట్టారు. ఈ సందర్భం గా ముత్తైదువులను వాయనాలు ఇచ్చారు.స్వామికి సామూహికంగా దంపతులు పూజలు చేపట్టడం కనువిందు చేస్తున్నాయి.

# అనుప్రియాని పరామర్శించిన పెద్దిరెడ్డి

చౌడేపల్లి సెప్టెంబర్ 5 ¯వైకాపా పుంగనూరు నియోజకవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షురాలు అనుప్రియ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడింది ఈ నేపథ్యంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి ఆమె నివాసం షికారి పాలెం కు చేరుకున్నారు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ అనుప్రియను పరామర్శించారు ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ నాయకులు నున్నా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# కోటూరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

చౌడేపల్లి సెప్టెంబర్ 6 న్యూస్మండలంలోని కోటూరు పాఠశాల నందు ఈరోజు ఘనంగా ఉపాధ్యాఖయ దినోత్సవం నిర్వహించడం జరిగింది పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బల్లాపురం మురళి ప్రసంగిస్తూ గౌరవనీయులు మాజీ ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి దివంగత నేత సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం జరపడం ఆనవాయితని తెలియజేశారు ఆయన విద్యాభివృద్ధికి చేసిన విశేష కృషిని కొనియాడారు విద్యార్థులు చదువు పట్ల మక్కువ పెంపొందించుకొని అభివృద్ధి సాధించాలని బాగా చదువుకొని మంచి విద్యార్థులుగా ఎదిగి ఉత్తమ పౌరులుగా తల్లిదండ్రులకు సమాజానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు నవ సమాజం ఏర్పాటు కేవలం విద్యార్థుల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ శివకుమార్ రమణ భాగ్యలక్ష్మి తేజస్విని షాహిన్ రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు





# 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీలో అంగరంగ వైభవముగా అక్కదేవతల పచ్చ మహోత్సవం



సోమల . శనివారం సెప్టెంబర్ 5
పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీలో సవరం వారి పల్లి ,గట్టుపల్లి , తంగేలి మిట్ట , 81 చిన్న ఉప్పరపల్లి ,కమ్మపల్లి గ్రామాల ప్రజల ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా అక్కదేవతల పచ్చ మహోత్సవం శుక్రవారం , రాత్రి నుండి శనివారం వరకు ,ఈ అక్కదేవతల పచ్చ మహోత్సవం జరిగింది , ఈ కార్యక్రమం 6 సంవత్సరములకు ఒకసారి చేస్తారని ఈ కార్యక్రమానికి 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ కాక సోమల , నంజంపేట , పెద్ద ఉప్పరపల్లి పంచాయతీల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు, ఈ సందర్భంగా సవరం వారి పల్లి గ్రామస్తులు మాట్లాడుతూ మా ఈ ప్రాంతంలో అక్కదేవతలు ఎంతో మహిమగల శక్తి గల వారికి మొక్కు తీర్చుకుంటే గ్రామాల ప్రజలు పంటలు సమృద్ధిగా పండి పిల్లాపాపలతో ఎంతో సంతోషంగా ఉంటారని పూర్వం మా పెద్దల నుండి ఆమవాతిగా ,ఈ అక్కదేవతల పచ్చ మహోత్సవం జరుగుతున్నదని అలా ప్రస్తుతం మా చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ కలిసి అక్కదేవతల పచ్చ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినిలకు అవగాహన



బైరెడ్డిపల్లి సెప్టెంబర్6సీజనల్ వ్యాధుల పట్ల మండలం లోని కమ్మనపల్లి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలకు తీర్థం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి పద్మావతి శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలు నుండీ మలేరియా, డెంగ్యూ , చికెన్ గున్యా,వంటి జ్వరాలు వస్తాయని, అందుకే దోమలుకుట్టకుండా జాగ్రతలుతీసుకోవాలని, అలాగే నీటినుండి టైఫాయిడ్,విరేచనాలు అవుతాయి అని వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని వివరించారు. అమె పాఠశాల లోని వంటగదిని,నీటి శుద్ధ యంత్రం పరిశీలించడం జరిగింది.అలాగే డిప్యూటీ హే.చ్ ఈ.ఓ. కాంతమ్మ మాట్లాడుతూ వర్షా కాలం ప్రభావం వలన దగ్గు,జలుబు,జ్వరాలు, విరేచనాలు అవుతాయి కాబట్టి వేడినీటిని త్రా గాలని, వేడిగాఉన్నప్పుడే ఆహారం తీసుకోవాలి అని,చేతుల శు భ్రత చేసుకోవాలని, శరీర,వ్యక్తిగత శుభ్రత పాటించాలి అని వివరించడంజరిగింది. ఈకార్యక్రమంలోఆరోగ్య సిబ్బంది శమంతక, సు మిత్ర, నాగేస్వరి, రాధకుమారి,యమున తదితరులు పాల్గొన్నారు

# బెయిల్ పై విడుదలైన మిధున్ రెడ్డికి ఘన స్వాగతం




సదుం సెప్టెంబర్ 6 నెల రోజులకు పైగా రాజమండ్రి కేంద్రకాకారాగారంలో ఉన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథునరెడ్డి శనివారం బెయిల్ పై విడుదలయ్యారు. త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఆయనకు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. జైలు వద్ద తిరుపతి ఎంపీ గురుమూర్తి, సదుం జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి ,పులిచెర్ల ఎంపిపి సురేందర్ రెడ్డి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గనీ భరత్, సదుము మండలానికి చెందిన పచ్చారు మాకులపల్లె రెడ్డిప్ప రెడ్డి, రమణారెడ్డి, పాలమంద సర్పంచ్ మనోహర్ రెడ్డి,పలువురు ఆయనకు స్వాగతం పలికారు. క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. మిథున్ రెడ్డికి బెయిల్ రావడం పట్ల సదుము మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# వైష్ణవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు

.బైరెడ్డిపల్లి సెప్టెంబర్6బైరెడ్డిపల్లి మండలంలోని వైష్ణవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు కొనసాగింది. మండలంలోని కడపనత్తం గ్రామంలో వెలసిన శ్రీ నల్గొండ్రాయస్వామి ఆలయంలో శనివారం స్వామి మూలవర్లకు అర్చకులు రామకృష్ణమాచార్యులు పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామికి పుష్పాలు,ఆభరణాలు ధరింపచేసి ప్రత్యేక పూజలు చేపట్టారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే మండలం లోని మురారిపల్లి లో వెలసివున్న శ్రీ ఓబులేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు తిప్పయ్యచార్యులు బృందం చే అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదార్లు, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.





# శ్రీసిటీని సందర్శించిన 'చెన్నై ఏంజిల్స్' ప్రతినిధుల బృందం

శ్రీసిటీ, సెప్టెంబర్ 06, 2025:
చెన్నై ఏంజిల్స్ సంస్థకు చెందిన 19 మంది సభ్యుల ప్రతినిధి బృందం శుక్రవారం రెండు రోజుల పర్యటనలో భాగంగా శ్రీసిటీని సందర్శించింది. కె.మహాలింగం నేతృత్వంలోని బృంద సభ్యులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలు, వ్యాపార అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ గురించి వివరించారు. 2009 లో ఏర్పాటైన చెన్నై ఏంజిల్స్ సంస్థ, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, వాటి వృద్ధిని వేగవంతం చేయడంలో అపార వ్యాపార చతురత, అనుభవం, నెట్‌వర్క్ కలిగివుంది. ఈ సందర్శన పట్ల సంతోషం వ్యక్తం చేసిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, వీరి ఆలోచనలను పంచుకోవడం ద్వారా శ్రీసిటీ భవిష్యత్తు వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ ను మెరుపరిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. పర్యటనలో భాగంగా, ప్రతినిధి బృందం ఇదే సమయంలో శ్రీసిటీ సందర్శనలో వున్న విఎస్ఎన్ఎల్ మాజీ చైర్మన్, పద్మశ్రీ డాక్టర్ టి.హెచ్.హనుమాన్ చౌదరితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టెలికాం రంగంలో అపార అనుభవం కలిగిన చౌదరి, ఆయన అనుభవాలను, పలు సాంకేతిక అంశాలను వారితో పంచుకున్నారు. సాంకేతిక పురోగతిని సాంస్కృతిక విలువలతో సమలేఖనం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, భారత్‌ను విశ్వగురువుగా మార్చాలనే తన దార్శనికతను కూడా ఆయన వివరించారు.అలాగే శ్రీసిటీ ఎండీ, ఇతర అధికారులతో సమావేశమైన చెన్నై ఏంజెల్స్ ప్రతినిధి బృందం, శ్రీసిటీ




కార్యకలాపాలు, పెట్టుబడి సామర్థ్యం, వ్యాపార అవకాశాలపై లోతైన అవగాహన పొందారు. డైకిన్, ఇసుజు, కోల్గేట్, ఎప్యాక్, ఎవర్‌వోల్ట్/%జజుజ% తదితర ప్రముఖ కంపెనీలను సందర్శించారు. రెండవ రోజు పర్యటనలో శనివారం శ్రీసిటీ పరిసరాలతో పాటు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్), నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రాలకు విహారయాత్ర చేశారు.

# విజయవాడలో జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశంలో డాక్టర్ సుబ్బారెడ్డి

పుంగనూరు శనివారం సెప్టెంబర్ 5
విజయవాడలో జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశంలో భవ్య చిన్నపిల్లల హాస్పిటల్ అధినేత డాక్టర్ సుబ్బారెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించడం జరిగిందని ఈ కార్యక్రమంలో మెడికల్ సంబంధించి పలు అంశాల గురించి చర్చించడం జరిగిందని ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డాక్టర్ సిరి ఐఏఎస్
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ , డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పద్మావతి , అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రమేష్, మరియు ఇతర హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చించడం జరిగిందన్నారు , అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి తీసుకుంటున్న భువనేశ్వరి పితాధిపతులు శ్రీ కమలానందు భారతి స్వామి వారిని విజయవాడ గన్నవరం దగ్గర కేసరిపల్లి లోని భువనేశ్వర్ పీఠంలో దర్శించి ఆరోగ్యం యోగక్షేమాలను విచారించి దాదాపు రెండు గంటల



పాటు ఆధ్యాత్మిక విషయాల గురించి వారి ద్వారా తెలుసుకొని వారి ఆశీస్సులు పొందినట్లు డాక్టర్ సుబ్బారెడ్డి తెలిపారు , ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ సంబంధించి డాక్టర్లు పాల్గొన్నారు




# పిచ్చాటూరులో ఘనంగా గురుపూజోత్సవం



పిచ్చాటూరు
పిచ్చాటూరు స్థానిక ఎంఈఓ కార్యాలయం నందు శనివారం
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్బంగా ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమైనది.గురుపూజోత్సవం అనంతరం ప్రతీ ఉపాధ్యాయుడు అంకితభావం తో పనిచేయాలని, నైతిక విలువలను క్రమశిక్షణను విద్యార్థి దశనుండే నేర్పించాలనిగురువు సత్ శీలురుగా నిజాయితీ గా నిష్పక్షపాతి గా విద్యార్థుల పట్ల ప్రేమను చూపించాలి. ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉండాలని ఎం. ఇ. ఓ.1శ్రీమతి. డాక్టర్ హేమమాలిని తెలియచేసారు.ఎం. ఇ.. వో 2 యుగంధర్ రాజు మాట్లాడుతూ తమకు చదువు నేర్పిన గురువు లకు జ్ఞప్తికి తెచ్చుకుని వారికి నివాళులర్పించారు.. ఉపాధ్యాయుడు అచ్చు లాంటి వారని, మంచి విద్యార్థులను తయారు చేయాలని ఉద్ భోదించారు.స్పోర్ట్స్, గేమ్స్, పాటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేయడం జరిగింది.తరువాత మండలస్థాయిలో ఎంపిక చేయబడిన ఉత్తమ ఉపాధ్యాయులకు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశ్వర్లు, కుప్పరాజు, మునిరత్నం, నరేష్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# మండల పరిషత్ ప్రాథమిక తూర్పు పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



రామసముద్రం:-
రామసముద్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తూర్పు నందు శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఎం ఈ ఓ 2ఆంజనేయులు హెచ్ ఎం హేమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి,ఎం ఈ ఓ 2ఆంజనేయులు, ఉపాధ్యాయులు సి ఆర్ పి అనిత ను చిరు సత్కారంతో ప్రధానోపాధ్యాయురాలు హేమలత శాలువలు కప్పి,పూలహారాలతో ఘనంగా సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, హెచ్ ఎం హేమలత ఉపాధ్యాయులు,సిఆర్పి అనిత తదితరులు పాల్గొన్నారు.

# సిగరేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీదాస కనక దాస విగ్రహ ప్రతిష్ట ఆహ్వానపోస్టర్ ను ఆవిష్కరించిన కురబ సంఘం సభ్యులు



రామసముద్రం:- రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మట్లవారిపల్లె గ్రామంలో కొలువైన సిగరేశ్వర, బత్తేశ్వర ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి శ్రీదాస శ్రీ భక్త కనక దాసు విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను కురబ, కురువ భాందవులు ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో కురబ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ 5-10 -25 ఆదివారం తిరుపతి లో శ్రీ దాస శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మన కురబ, కురవ భాందవులు తప్పక వచ్చి విజవంతం చేయాలన్నారు. బావి తరాలకు మన జాతీ చరిత్రను తెలియజేద్దాం, మన ఉనికిని కాపాడుకుందాం మన ఐక్యతను చాటి చెబుదాం అని అన్నారు. ప్రతి కమ్యూనిటీ లో ఐక్యతగా ఉన్నారని మనం కూడా ఒక తాటి పై ఉండి మన హక్కులు కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ వల్లి గట్ల వెంకటరమణ, మంగిరి రెడ్డెప్ప,స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న,కాంట్రాక్టర్ రవీంద్ర శంకర,రుయా మల్లి, కోవా కృష్ణ మూర్తి, ఎంపిటీసీ రెడ్డెప్ప, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, సిపిఐ నాగప్ప, చెంగప్ప,మధు ఉపసర్పంచ్ దొరబాబు, విజయ్, ఈశ్వర్, నాగరాజ,దేవన్న పూజారి, పూజారి శివ శంకర తదితరులు పాల్గొన్నారు.



# కాణిపాకం వరసిద్ధిని సేవలో రాష్ట్ర అడిషనల్ ఐజి అడ్మిన్ శ్రీకాంత్



కానిపాకం సెప్టెంబర్ 6 రాష్ట్ర పోలీస్ శాఖ అడిషనల్ ఐ.జీ అడ్మిన్ శ్రీకాంత్ శనివారం స్వామివారినిదర్శించుకున్నారు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన దేవస్థానం డీఈవోసాగర్ బాబు,ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి,కాణిపాకం ఎస్సై నరసింహులు,తదితరులు ఉన్నారు.

# ఉత్తమ టీచర్ శోభన్ కు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సన్మానం

**-..“నోబెల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం**

**-“. యన్. టి.ఏ అధ్యక్షులు నాటకం తిరుమలయ్య. గౌరవ అధ్యక్షుడు డి. వెంకట రాజు.**




మనుబోలు 60.9.2025.( శనివారం రోజున మనుబోలు మండలం నందు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన శ్రీ శోభన్ కుమార్, ఎస్. వి.రంగా రావు, మరియు శ్రీమతి శ్యామల గార్లను నోబెల్ టీచర్స్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు, గౌరవధ్యక్షులు డి. వెంకటరాజు మరియు మండలసభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో య. న్. టి. ఏ. అధ్యక్షులు నాటకం తిరుమలయ్య, గౌరవాధ్యక్షులు ణ వెంకటరాజు, మరియు కిషోర్, హరేంద్ర, సురేష్, గార్లు పాల్గొన్నారు. టీచర్స్ డే శుక్రవారం జరగాల్సి ఉంది. మిలాడినబి సెలవు కావడంతో శనివారం స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో టీచర్స్ సమక్షంలో గురుపూజోత్సవం జరుపుకొని సన్మానించారు.

# నాలుగేళ్ల కష్టం బి ఎనబై ఏళ్ల సంతోషం: - నాయుని చంద్రశేఖర్ మూర్తి





చౌడేపల్లి సెప్టెంబర్ 6
కష్టపడి చదివితే అనంతరం 80 ఏళ్లు సంతోషంగా జీవించొచ్చని విజయ వాణి విద్యాసంస్థల అధినేత నాయుని చంద్రశేఖర మూర్తి అన్నారు. చౌడేపల్లి విజయ వాణి నగర్ లోని విజయ వాణి విద్యాసంస్థల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9,10 తరగతులు మరియు ఇంటర్మీడియట్ లలో నాలుగేళ్లు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే తరువాత జీవిత కాలం సంతోషకర జీవితం గడప వచ్చని, కుటుంబానికి, సమాజానికి ఉపయోగ పడి ఉత్తమ జీవితం గడప వచ్చని ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విజయవాణి విద్యాసంస్థల కరెస్పాండెంట్ నాయుని చంద్రశేఖర మూర్తి విద్యార్థులు ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. అకడమిక్ అడ్వైసర్ పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్తిగా ఉండాలని జీవితమే ఒక పాఠం కావలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సమావేశంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గురుప్రసాద్ ప్రిన్సిపల్స్ జ్యోతి రాణి, కరుణ, రాధిక ,విజయ వాణి స్కూల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాద్యాయినిలు విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు.

# పంచాయతీల అభివృద్ధిపై అవగాహన సదస్సు





చౌడేపల్లి సెప్టెంబర్ 6
గ్రామపంచాయతీ అభివృద్ధి సూచికపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు శనివారం స్థానిక పరిపాలనా భవనంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఎంపీపీ జడ్పిటిసి సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చే నిధులను ఏఏ అభివృద్ధి కార్యక్రమాలపై ఖర్చు చేయాలి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అన్నా అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు ఎంఈఓ కేశవరెడ్డి కార్యాలయ సూపర్డెంట్ అహ్మద్ ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# సత్యవేడు నూతన విద్యుత్ ఏఈ వాసుదేవయ్యకు ఘనసన్మానం



సత్యవేడు నూతన విద్యుత్ శాఖ ఏఈగ బాధ్యతలు స్వీకరించిన వాసుదేవయ్యను విద్యుత్ శాఖ సిబ్బంది పలువురు ఘనంగా సన్మానించారు.శనివారం కార్యాలయానికి వచ్చిన ఏఈ వాసుదేవయ్యను స్థానిక విద్యుత్ ఆపరేషన్ సెక్షన్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న పలువురు విద్యుత్ సిబ్బంది కలుసుకున్నారు.ఈ నేపథ్యంలో ఏఈ వాసుదేవయ్యకు సిబ్బంది సాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.గత ఏడాదిన్నరగా భర్తీకి నోచుకోని ఏఈ పోస్టు ఎట్టకేలకు ఏఈగా వాసుదేవయ్యను నియమించారు.ఏర్పేడులో విద్యుత్ ఏఈగ పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

# ఉంజల్ సేవలో కళ్యాణ వెంకన్న



నారాయణవనం సెప్టెంబర్ 6 మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.